ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 643

ఉదయం 122287

★★ Telephone 4343

కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా కొల్లేటికోట గ్రామములో వేంచేసియున్న
శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర (తీర్థం) ఉత్సవములు
ది. 12-3-1 67 మొదలు 30-3-1967 వ తేదీ వరకు జరుగును
గావ భక్తులెల్లరు ఈ ఉత్సవములో పాల్గొని శ్రీ అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరింప ప్రార్థన.
హరిజన కాలక్షేపములు జరుపబడును.
N. B :- గుడి నడుటు భీమవరం రూటు మధ్యలో గల "ఆకివీడు" గ్రామములో కొల్లేటికోట చేరుటకు పడవలు, లాంచ్ సర్వీసులు గలవు.
కొల్లేటికోట, కృష్ణాజిల్లా. ఇట్లు మేనేజింగ్ ట్రస్టీ

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చైనాలో ఎర్రగుడ్డ కరువు

టోక్యో మార్చి 1— చైనాలో సాంస్కృతిక విప్లవం మూలంగా ఎర్రగుడ్డకు కటకటే ఏర్పడిందట. వేలాది రెడ్‌గార్డులకు, ఇతర విప్లవకారులకు చేతులకు ధరించడానికి ఎర్రగుడ్డల నిల్వలన్నీ ఖర్చయిపోయాయట. అందువల్ల ఇప్పుడు ధరిస్తున్నవి చిరిగిపోతే, వాటినే చిన్నచిన్న ముక్కలుగా కత్తరించి మళ్ళీ వాడుకోవాలని పీకింగ్‌లో ఒక పోస్టరు సూచించినదట.

సంపుటి 7 :: సంచిక 238 | విజయవాడ, మార్చి 2, 1967 గురువారం | 6 పేజీలు :: 12 పైసలు

తాను పోటీ చేయబోవడంలేదని శ్రీ ఎ. సి. ప్రకటన

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికను నిర్నిబంధంగా సమర్థిస్తున్నట్టు వెల్లడి

కాంగ్రెసు సంస్థ స్తోమతను కోరి, తాను ఈ తీర్మానానికి వచ్చినట్టు వివరణ

హైదరాబాద్, మార్చి 1— కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి తాను పోటీచేయబోవడంలేదని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేటి సాయంత్రం ప్రకటించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికను తాను నిర్నిబంధంగా సమర్థిస్తున్నట్టు ఆయన వెల్లడిస్తూ కాంగ్రెసు సంస్థ స్తోమతనుకోరి తాను ఈ తీర్మానానికి వచ్చినట్టు వివరించారు.

దేశ వ్యాప్తంగా ఎన్నికల ఫలితాలను దృష్టిలో వుంచుకొని సంస్థను పటిష్టం చేయవలసిన అవసరంవున్న దృష్ట్యా పార్టీ నాయకత్వానికి పోటీ చేయరాదని తాను నిర్ణయించుకొన్నట్టు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

కాంగ్రెసు, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వచ్చే అయిదేళ్ళలో రాష్ట్ర పరిపాలనలో శ్రీ బ్రహ్మానందరెడ్డికి తాను పూర్తిగా సహకరింపగలనని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. తాను సహకరించడానికి ఎట్టి షరతులు లేవని, సంస్థ సమైక్యాన్ని దృష్టిలో వుంచుకొని తాను ఈ సూచన చేశానని ఆయన అన్నారు.

తాను మంత్రి పదవిని కోరడంలేదని కూడా శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి స్పష్టంచేశారు.

మంత్రిపదవి స్వీకరించవలసిందిగా కోరినపక్షంలో అంగీకరించగలరా? అని ప్రశ్నించగా అది అప్పటి పరిస్థితులపై ఆధారపడివుంటుందని శ్రీ సుబ్బారెడ్డి సమాధానం చెప్పారు.

సంస్థలో ఎట్టి వర్గాలు వుండరాదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

తాను ఇవ్వగల సహకారానికి తగినట్టుగా అవతలివర్గం వ్యవహరించని పక్షంలో తిరిగి వర్గాలు ఏర్పడే ప్రమాదం కలదని ఆయన హెచ్చరించారు.

భవిష్యత్తు కార్యక్రమంపై కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులను, తటస్థ మిత్రులను సంప్రతించిన తర్వాత శ్రీ సుబ్బారెడ్డి తన నిర్ణయాన్ని ప్రకటించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం

తాను పోటీచేయబోవడంలేదని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటించడంతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుడుగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ఇప్పుడు మార్గం సుగమమైనది.

శ్రీ సుబ్బారెడ్డి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ మొత్తందేశంలో జనరల్ ఎన్నికల ఫలితాలదృష్ట్యా కాంగ్రెసుపార్టీ పటిష్టత అత్యంత ప్రధానంకనుక దానిలో సమైక్యం

(మిగతా 3 వ పేజీలో)

ఒరిస్సాలో మిశ్రమ ప్రభుత్వం

ఏడవ తేదీన ప్రమాణస్వీకారం

భువనేశ్వర్, మార్చి 1— స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఆర్. ఎన్ సింగ్‌దేవ్ నాయకత్వాన ఒరిస్సాలో స్వతంత్ర జనకాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వం ఏడవతేదీన ప్రమాణస్వీకారం చేయడానికి నిర్ణయించబడినట్టు స్వతంత్రపార్టీ వర్గాలనుంచి అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

ప్రస్తుతం అందిన వార్తల ప్రకారం మిశ్రమ మంత్రివర్గంలో 18 మంది మంత్రులుండగలరని, వారిలో ఐదుగురు డిప్యూటీ మంత్రులని తెలుస్తున్నది.

మిశ్రమ మంత్రివర్గంలో స్వతంత్ర పార్టీకి చెందిన ఆరుగురు మంత్రులు, ముగ్గురు డిప్యూటీ మంత్రులు వుంటారు.

రాజీనామాచేసిన ఒరిస్సా మంత్రివర్గంలో ఏడుగురు మంత్రులు, ఏడుగురు డిప్యూటీ మంత్రులు వున్నారు.

మైసూరు మంత్రివర్గం రాజీనామా

గవర్నర్‌కు సమర్పణ

బెంగుళూరు, మార్చి 1— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప తన రాజీనామాను, మంత్రివర్గంలోని మిగతా మంత్రుల రాజీనామాలను గవర్నర్‌కు నిన్న సమర్పించారు.

కొత్త మంత్రివర్గం ఏర్పడేంతవరకు పదవులలో వుండవలసిందిగా ముఖ్యమంత్రిని, మిగతా మంత్రులను గవర్నర్ కోరారు.

పుదుచ్చేరి అసెంబ్లీని మార్చి 13వ తేదీన సహావేశపరుస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. కైలం ఉత్తర్వు చేసినట్టు కరైకాల్ వార్త.

షిల్లాంగ్, మార్చి 1— అస్సాం అసెంబ్లీని నేడు గవర్నర్ శ్రీ విష్ణుసాహే రద్దు చేశారు.

పంజాబ్‌లో కాంగ్రెసు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశాలు

ప్రధానితో శ్రీ జైల్ సింగ్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 1— పంజాబ్ హోం మంత్రి శ్రీ దర్బారా సింగ్, పంజాబ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జైల్ సింగ్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని నిన్న కలుసుకున్నారు.

కొంత మంది ఇండిపెండెంట్‌ల తోడ్పాటుతో పంజాబ్‌లో కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పాటు విషయమై వీరు ప్రధానితో చర్చలు జరిపారని తెలుస్తున్నది. పంజాబ్‌లో పూర్తి మెజారిటీని సంపాదించడంలో కాంగ్రెసు విఫలమైంది.

లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక

మార్చి ఆరవ తేదీన

చండీగఢ్, మార్చి 1— కొత్త నాయకుడిని ఎన్నుకునే నిమిత్తం పంజాబ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ మార్చి ఆరవ తేదీన ఇక్కడ సమావేశ మవగలదని తెలుస్తున్నది.

కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు సాధ్యమై కాంగ్రెసు ఎం. ఎల్. ఎల తోను, కొంత మంది ఇండిపెండెంట్ లతోను పార్టీ నాయకులు చర్చలు జరుపుతున్నారు.

కాంగ్రెసుకు 48 స్థానాలు వచ్చాయి. పూర్తి మెజారిటీకి అయిదు స్థానాలు మాత్రమే తక్కువ.

మిశ్రమ మంత్రివర్గం నిర్మాణానికి కులమత భావాలు ప్రాతిపదికగాగల ప్రతిపక్షాలతో కాంగ్రెసు చేతులు కలపదని పార్టీల ప్రతినిధి ఒకరు తెలిపారు.

లోకసభలో పార్టీల బలా బలాలు

న్యూఢిల్లీ, మార్చి 1— లోకసభలో నేటి సాయంత్రం వరకు 509 స్థానాలలో పలితాలను ప్రకటించారు. వాటిలో కాంగ్రెసు పార్టీకి 278 స్థానాలు లభించినవి.

వివిధ పార్టీల బలా బలాలు: కాంగ్రెసు 278, స్వతంత్రపార్టీ 44, జనసంఘం 35, డి. ఎం. కె. 25, ఎస్. ఎస్. పి. 23, రైట్ కమ్యూనిస్టుపార్టీ 22, లెఫ్టు కమ్యూనిస్టుపార్టీ 19, పి. ఎస్. పి 13, రిపబ్లికన్ ఒకటి. ఇతర పార్టీలు 21. ఇండిపెండెంట్లు 23.

మద్రాసులోని ట్రిప్లికేన్ ప్రాంతంలో ఫిబ్రవరి 27 వ తేదీన జరిగిన విద్యార్థి ప్రదర్శనల కారణంగా మూసివేసిన ఉన్నత పాఠశాలలు ఫిబ్రవరి 28 వ తేదీన యథాప్రకారం పనిచేశాయి.

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ వి.పి. నాయక్

కాంగ్రెసు వర్గాల వెల్లడి

బొంబాయి, మార్చి 1— మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ వి. పి. నాయక్ మరొకసారి అయిదేళ్ళపాటు పదవిలో వుండవచ్చునని తెలియవచ్చింది.

మార్చి మూడవ తేదీన సమావేశం కానున్న కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఆయనను ఏకగ్రీవంగా నాయకుడుగా ఎన్నుకొనగలరని కాంగ్రెసు వర్గాలవారన్నారు.

రాష్ట్ర మంత్రివర్గంలో ఇప్పుడు 16 మంది సభ్యులు, 10 మంది ఉపసభ్యులు వున్నారు. అధికారవర్గం అనుమతిస్తే ఈ సంఖ్య పెరగవచ్చునని అంటున్నారు.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. నాయకరావు పాటిల్‌ను మంత్రివర్గంలో చేర్చుకొనగలరని కూడా తెలుస్తున్నది.

"మంత్రి అయితే ప్రజలకి ఎలా నమస్కారం పెట్టాలో ఇప్పటినుంచీ ప్రాక్టీసు చేస్తున్నట్టున్నారే?"

లోకతంత్రం

"రాజస్థాన్‌లో మంత్రివర్గ నిర్మాణం కాంగ్రెసుకే సాధ్యం"

—ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ప్రకటన

జైపూర్, మార్చి 1— రాజస్థాన్‌లో ప్రభుత్వ సంస్థాపనకు తగిన శక్తి సామర్థ్యాలు కాంగ్రెసు పార్టీకి మాత్రమే కలవని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఉద్ఘాటించారు.

శ్రీ సుఖాడియా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, 88 మంది కాంగ్రెసు అభ్యర్థులు అసెంబ్లీకి ఎన్నికయ్యారని, ముగ్గురు ఇండిపెండెంట్లు, ఒక స్వతంత్ర సభ్యుడు కాంగ్రెసు ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇవ్వగలమని వాగ్దానం చేశారని తెలిపారు.

ఈ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెసును 92 మంది సభ్యులు బలపరచగలరని ఆయన అన్నారు. ఆరోగ్య మంత్రి శ్రీ దామోదర్‌లాల్ వ్యాస్ రెండు వేర్వేరు నియోజకవర్గాల నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

ప్రతిపక్షాలలో కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారు ఒకరు వున్నారని, తక్కిన పక్షాలన్నీ ఒకవేళ కలిసివోయినప్పటికీ వాటిబలం 90 కు మించబోదని శ్రీ సుఖాడియా పేర్కొన్నారు.

మంత్రివర్గ నిర్మాణంలో కాంగ్రెసును తాము బలపరచగలమని మరికొందరు సభ్యులు కూడా తనకు వాగ్దానం చేశారని, మధ్యంతరపు ఎన్నికలకు దాదీనే పరిస్థితులను కల్పించడానికి తాము సన్నద్ధులం కాబోమనికూడా వారు తెలియజేశారని ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా వెల్లడించారు.

కాంగ్రెసు నూతన బలాధిక్యతను గురించి తాను గవర్నరుకు తెలియచేసినట్టు శ్రీ సుఖాడియా తెలిపారు.

కాంగ్రెసును బలపరచడానికి వాగ్దానం చేసిన సభ్యులలోనుంచి శ్రీ అబ్దుల్ హాదీ ఉంయన చోహాన్‌నుంచి ఎన్నికయ్యారు. రావు హరిసింగ్ ఈయన చెగన్‌నుంచి ఎన్నికైనారు, శ్రీ దీప్‌చంద్ చాంగానీ, ఈయన పాలీదినుంచి ఎన్నికయినారు. ఈ నలుగురు ఇండిపెండెంట్లు. శ్రీ సత్యమాల్‌లాల్ (స్వతంత్ర) ఈయన రాజ్‌ఘర్ నుంచి ఎన్నికైనారు.

తాను పార్టీనుంచి రాజీనామా చేసి, కాంగ్రెసును బలపరచడానికి నిశ్చయించుకున్నట్టు శ్రీ సత్యమాల్‌లాల్ స్వతంత్రపార్టీకి తెలియజేసినట్టు తనకు సమాచారం అందినదని శ్రీ సుఖాడియా ప్రకటించారు.

శ్రీ సత్యమాల్‌లాల్ తన వైఖరిని గవర్నరుకు తెలియజేశారు. ఆయన శ్రీ సుఖాడియాకు కూడా ఒక లేఖ వ్రాశారు. తాను కాంగ్రెసులో చేరడానికి సిద్ధమయినందు కనుక అధ్యక్షుడు శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా కాశ్మీర్‌లో ప్రెసిడెంటు పదవినుంచి పదవీ విరమణ చేయవలసి వస్తుందని అన్నారు.

రాజస్థాన్ అసెంబ్లీ రద్దు

జైపూర్, మార్చి 1— రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్ నిన్న అసెంబ్లీని రద్దు చేశారు.

మంత్రివర్గ నిర్మాణానికి ప్రతిపక్షాల సన్నాహాలు

రాజస్థాన్ అసెంబ్లీలో కాంగ్రెసు తనదే మెజారిటీ అని వాదిస్తున్నప్పటికి మొత్తం 184 మందిలో తమ బలం 92 వరకువున్నట్టు మొన్న ప్రతిపక్ష నాయకులు పునరుద్ఘాటించారు.

శ్రీ హితేంద్ర దేశాయ్

గుజరాత్ కాంగ్రెసు పార్టీ నాయకుడుగా తిరిగి ఎన్నిక

అహ్మదాబాద్, మార్చి 1— శ్రీ హితేంద్ర దేశాయ్ గుజరాత్ కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకుడుగా నేడు ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికైనారు.

పార్టీ కొత్త సభ్యుల సమావేశానికి ప్రధాన కాంగ్రెసు అధ్యక్షుడు అతుల్యఘోష్ అధ్యక్షతవహించారు.

అజయ్ ముఖర్జీ ముఖ్యమంత్రిగా నేడే

పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ స్థాపన

డాక్టర్ పి. సి. ఘోష్ సమేతంగా అయిదుగురు మంత్రుల పేర్ల ప్రకటన

కలకత్తా, మార్చి 1— పశ్చిమ బెంగాల్‌లో మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రభుత్వం రేపు ఉదయం ప్రమాణస్వీకారం చేస్తుంది. కొత్త మంత్రివర్గంలో అయిదుగురు సభ్యుల పేర్లను యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు శ్రీ అజయ్‌ముఖర్జీ నేడు ప్రకటించారు.

కొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజానాయుడు యునైటెడ్‌ఫ్రంట్ నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీని కోరారు.

శ్రీ ముఖర్జీ ముఖ్యమంత్రిగా కొత్తమంత్రివర్గం రేపు ఉదయం 9 00 గంటలకు రాజభవన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తుంది.

శ్రీ అజయ్ ముఖర్జీ నేడు ఆరుగురు మంత్రులతో ఒక తాత్కాలిక జాబితాను గవర్నర్‌కు సమర్పించారు. ఇతర మంత్రుల పేర్లు: డాక్టర్ పి. సి. ఘోష్ (మాజీ ముఖ్య మంత్రి), శ్రీ జ్యోతిబాసు (లెఫ్టు కమ్యూనిస్టు నాయకుడు), శ్రీ సోమనాథ్ లాహిరి (రైట్ కమ్యూనిస్టు నాయకుడు), శ్రీ హేమంతకుమార్ బాసు (ఫార్వర్డ్‌బ్లాక్), శ్రీ జహాంగీర్ కబీర్ (బంగ్లా కాంగ్రెసు).

ఈ కొత్త మంత్రివర్గం 13 రాజకీయ పక్షాల సంకీర్ణ మంత్రివర్గంగా వుంటుంది. ఇందులో పీపుల్స్ యునైటెడ్ ఫ్రంటులోని నాల్గు రాజకీయ పక్షాలు, యునైటెడ్ లెఫ్టు ఫ్రంట్‌లోని ఏడు పక్షాలు, పి. ఎస్. పి. లోకసేవక్ సంఘం వుంటాయి.

మిగిలిన మంత్రుల పేర్లను ఇంకా ప్రకటించలేదు. వీరు మార్చి అయిదవ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారు.

కొత్త మంత్రివర్గం మార్చి ఆరవ తేదీన మొట్టమొదటి సారిగా సమావేశమౌతుంది.

ఎనిమిదవ తేదీన కొత్త అసెంబ్లీ సమావేశం

కొత్త అసెంబ్లీ ఎనిమిదవ తేదీన సమావేశమైనప్పుడు స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ల ఎన్నిక జరుగుతుంది.

గవర్నర్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తారు.

అజయ్ ముఖర్జీ పత్రికా గోష్ఠి

గవర్నరును కలుసుకొన్న వెంటనే శ్రీ అజయ్ ముఖర్జీ పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా సమస్యలను పరిష్కరించవలసివున్నదని అన్నారు. వీటిలో ముఖ్యమైనవి ఆహార సమస్య, అవినీతి అని ఆయన వివరించారు.

శ్రీ అజయ్ ముఖర్జీ రాష్ట్రభవన్ నుంచి బయటకు వస్తుండగా అన్ని వ్యాకులైన ప్రజలు హర్షధ్వానాలు చేశారు. అనేక ప్రజలు కొంతదూరం నడిచి, ఆ తర్వాత కారులో వెళ్ళిపోయారు.

జమ్మూ-కాశ్మీర్ జనసంఘం అధ్యక్షుడు శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా కాశ్మీర్‌లో ప్రెసిడెంటు పదవినుంచి పదవీ విరమణ చేయవలసి వస్తుందని అన్నారు.

కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఓటరు మహాశయులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞత

కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంనుంచి పార్లమెంటుకు జరిగిన ఎన్నికలో నాకు ప్రేమాభిమానముతో విజయం చేకూర్చి, తిరిగి ప్రజాసేవ చేయు అవకాశం కల్పించిన ఓటరు మహాశయులకు, అవిరళ కృషిసల్పి తమ సహకారం నిచ్చి తోడ్పడిన కాంగ్రెస్ కార్యకర్తలకు, తదితర పెద్దలకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనములు

ఇట్లు
మొసలిగంటి తిరుపతి రావు

బ్రహ్మాండమైన కలర్ చిత్రం
భక్త ప్రహ్లాద
ఈస్ట్‌మన్ కలర్
సంక్రాంతికి విడుదల చేసిన అన్ని కేంద్రాలలో 50 రోజులు నడచి యింకా విజయయాత్ర సాగిస్తున్న చిత్రం!
నవయుగ
AVM PRODUCTIONS

1967 మార్చి 2 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ బహుళ షష్ఠి
షష్ఠి : ఉ॥ 10.02 విశాఖ : సా॥ 4.27
వర్జ్యం : రా॥ 8.16 నుంచి 9.50 వరకు

1967 మార్చి 3 శుక్రవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ బహుళ సప్తమి
సప్తమి : ఉ॥ 8.00 అనూరాధ : సా॥ 8.24
వర్జ్యం : రా॥ 8.51 నుంచి 10.24 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఎన్నికల ఫలితాల సరళి-4

మద్రాసులో, బీహార్‌లో, రాజస్థాన్‌లో, పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్షాల మంత్రి వర్గాల నిర్మాణం జరగనైనా లేదు; అవి పదవీ స్వీకారం చేయనైనా లేదు అయినా, ఆ నాలుగు రాష్ట్రాలలో ధరలు తగ్గుముఖం పట్టినట్టు అక్కడినుంచి వస్తున్న వార్తలు సూచిస్తున్నాయి: ఈ విధమైన పరిణామం నామ మాత్రంగానైనా కాంగ్రెసు గెలిచిన రాష్ట్రాలలో కానరావడం లేదు!

ఇంతకంటె కూడా గమనార్హమైన విషయం మరొకటి వున్నది. బీహార్‌లో కాంగ్రెసు పూర్తిగా దెబ్బతినవచ్చునని తోచిన ఘట్టంలో నిత్యావసర ధరలు బాగా తగ్గిపోయిందట! అనుకున్నంత హెచ్చుగా కాంగ్రెసు దెబ్బతిన లేదన్న సంగతి స్పష్టపడినంతనే బాగా తగ్గిన ధర తిరిగి కొంత పెరిగిందట!

బీహార్‌లోని ఈ పరిణామానికి అక్కడి పరిశీలకులు చెబుతున్న వివరణ - ప్రతిపక్ష ప్రభుత్వం ఏర్పడనున్నట్టు తోచగానే దొంగ నిల్వలను చేసిన వియ్యం వర్తకులు మార్కెట్టులోకి తక్కువ ధరలకు సరుకును విడుదల చేశారని!! కాంగ్రెసు తిరిగి నెగ్గివుంటే, వారి గుండె నిబ్బరం చెడేదికాదన్నమాట! బీహార్‌లోని దుర్భిక్ష పరిస్థితులను అన్యాయ లాభార్జనకై వారు పూర్తిగా వినియోగించుకునే వారన్న మాట!

ఏమైనా, ధరల విషయంలో ఈ పరిణామం చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వ సంస్థాపన జరిగిన నాటి పరిణామాన్ని జ్ఞప్తికి తెస్తున్నది. కోమింటాంగ్ పరిపాలన సాగుతున్నప్పుడు కారాపథాన్ని అందుకున్న ధరలు కమ్యూనిస్టులు రాజ్యాధికారానికి వచ్చిన మరుక్షణంలో పూర్తిగా పడిపోయాయి!

మన కాంగ్రెసుకు, కోమింటాంగ్‌కు చాలా సామ్యాలున్నాయి దీనివలె అది కూడా జాతీయ సంస్థ దీనివలె అది కూడా జాతీయ సమైక్యానికి, స్వాతంత్ర్యానికి కృషి చేసింది దీనివలె అది కూడా చైనా ప్రజలకు ప్రాతినిధ్యం వహించగల ఏకైక సంస్థగా వున్నప్పుడు పొందింది కాంగ్రెసుకు గాంధి, నెహ్రూలవలె కోమింటాంగ్‌కు డాక్టర్ సున్ యెట్ సెన్, చాంగ్-కై-షేక్‌లు మహానాయకులు ద్వితీయ ప్రపంచ యుద్ధసమయంలో అంతర్జాతీయంగా మార్షల్ చాంగ్ స్థానం రూజ్‌వెల్ట్, చర్చిల్, స్టాలిన్‌ల సరసను! అయినా, ఆ యుద్ధానంతరం చాంగ్ ప్రతిష్ఠ మందగించి పోవడానికి, ఆయన పతనానికి ఆయన కోమింటాంగ్ పార్టీ పతనమైపోవడానికి ఎన్ని సంవత్సరాలో పట్టలేదు! ఈ శీఘ్ర పతనానికి చాంగ్ పరిపాలనా కాలంలో ధరలు పెరగడం, బ్లాక్ మార్కెటింగ్ పెరగడం, లంచగొండితనం పెరగడం, బడుపీతి పెరగడం, ఆశ్రిత పక్షపాతం పెరగడం - ఇవే కారణాలు.

కొన్నేళ్ళుగా కొందరు అంతర్జాతీయ పరిశీలకులు ఇండియాలో కాంగ్రెసుకు కూడా చైనాలో కోమింటాంగ్‌కు పట్టిన గతి పట్టగల ప్రమాదం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికను మరి నిర్లక్ష్యం చేయరాని పరిస్థితులకు కాంగ్రెసు ఈనాడు దిగజారలేదా?

మాకు తెలుసు. - మేం కాంగ్రెసును ఉద్దేశంగా విమర్శిస్తున్నామని అయితే, ఇది దాపరికపు కోపంతో చేస్తున్న విమర్శ కాదు: [illegible] ఇప్పటికైనా [illegible] పొందగలదని [illegible] చరిత్ర గొప్పది, దాని [illegible] జాతీయసేవలు [illegible] దోపాలను సవరించుకొన గలిగితే అది దేశానికి చేయగల - చేయవలసిన - సేవ ఎంతో వున్నది. ఈ విశ్వాసమే మాకు లేకపోతే సన్నగిలుతున్న కాంగ్రెసు ప్రతిపత్తి విషయమై, దాని ప్రతిష్ఠ విషయమై ఇంతగా మేము బాధను వ్యక్తంచేయవలసిన అగత్యం లేదు.

ఆత్మసంశోధనకు తోడ్పడగలిగితే, ఈ జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పరాజయాలు దానికి నూతన శక్తిని, దీప్తిని ప్రసాదిస్తాయి. సత్యత్వంలో, నాయకత్వంలో మార్పులకు తోడ్పడితే, ఈ పరాజయాలు కాంగ్రెసుకు వరప్రసాదాలుగానే పరిణమిస్తాయి కాంగ్రెసు విజయంపొందిన ప్రాంతాలలో దాని పరిపాలన నీతిగా, నిజాయితీగా, ప్రజారంజకంగా కొనసాగడానికి తోడ్పడితే, ఈ పరాజయాలే కాంగ్రెసు భవిష్యత్తును దాని గత చరిత్రకంటె మహోజ్వలమైన దాన్ని చేస్తాయి. ఇందుకు భిన్నంగా జరిగినందాడు "ఇంత బ్రతుకు బ్రతికి, ఇంటివెనుక దాపు" అనే మాట అక్షరాలా నిజమౌతుంది.

భుట్టో సంగనాచితనం

సంగనాచితనం అంటే భుట్టోదే ఇతడు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ క్రింద చాలా ఏళ్ళు విదేశాంగ మంత్రిగా పనిచేశాడు అన్నేళ్ళలోను అతనికి అయూబ్‌ఖాన్ నియంతగా కనబడలేదు. తనకు ప్రభుత్వం నుంచి ఉద్వాసన జరిగిన తర్వాత, తిరిగి దానిలో ప్రవేశించే అవకాశం కనబడకపోవడంతో, ఇప్పుడతనికి అయూబ్‌ఖాన్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం ముసుగులో నియంతృత్వంగా కనబడుతున్నది.

లాహోరులో మొన్న చేసిన ఒక ప్రసంగంలో భుట్టో పాకిస్తాన్ రాజకీయ పరిస్థితిని చర్చించడానికిగాను ప్రతిపక్షాలవారు, ఇతర రాజకీయవేత్తలు ఒక నెలలోగా సమావేశం కావాలని కోరాడట. పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ వ్యతిరేకులు పెక్కుమంది లేకపోలేదు; భుట్టో పలెనే అవకాశవాదులైన రాజకీయవేత్తలకు కొదవలేదు భుట్టోకు కొన్ని వర్గాలలో కొంత పలుకుబడి వున్నమాట కూడా నిజమే కావచ్చు అందువల్ల అతని చుట్టూ కొందరు చేరవచ్చు కాని, ఈ విధంగా తనవట్ల ప్రాతికూల్యం బలపడడం, అది బహిరంగంగా ప్రచారం కావడం అయూబ్‌ఖాన్ ఎంతవరకు సహిస్తాడనేది అనుమానమే.

ప్రస్తుతం పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ అధికారానికి వచ్చిన తొలి సంవత్సరాలలోవలె పరిస్థితులు స్థిమితంగా లేవు ఇండియా ఎదుర్కొంటున్న సమస్యల వంటి వాటినే - అహారం కొరత, విదేశీ ద్రవ్యం కొరత, విదేశీ సహాయం స్తంభన, ధరల పెరుగుదలవంటి వాటివి — పాకిస్తాన్ కూడా ఎదుర్కొంటున్నది. ప్రజలలో ఈ సమస్యలు అసంతృప్తిని పెంపొందిస్తున్న ప్రస్తుతపు వాతావరణంలో తనకు బలమైన ప్రతిపక్షం తలఎత్తుతుండగా అయూబ్‌ఖాన్ చూస్తూ కూర్చుంటాడా? తన నియంతృత్వాధికారాలను వినియోగించి ప్రతిపక్ష రాజకీయ నాయకులను పెక్కుమందిని పెక్కుసార్లు నిర్బంధంలో వుంచడానికి అయూబ్‌ఖాన్ ఇదివరలో వెనుదీయలేదు. తన కొకప్పుడు సహచరుడైన భుట్టో విమర్శలను అతడు ప్రస్తుతానికి మర్యాదకో, మరి దేనికో అనుమతిస్తున్నా, మితిమీరి నట్టు తోస్తే భుట్టోను సయితం కటకటాల వెనుకకు పంపడానికి సందేహించకపోవచ్చు.

మామలు, అల్లుళ్లు

మైసూరులో మామ అల్లుళ్లు ఇద్దరూ లోకసభకు ఎన్నికైనారట అయితే, చెరొక పార్టీ తరపున ఎన్నికైనారు.

మామలకు అల్లుళ్ళరు ఎప్పుడూ చుక్కెదురే. ఏ కట్టుందగ్గిరో, కానుకదగ్గిరో అల్లుడు అలుగుతాడు; పేచీ పెడతాడు ఈ పేచీలు ఒక్కొక్కసారి జీవితాంతం కొనసాగుతాయి

మామల దృష్టిలో అల్లుడు దశమగ్రహం ఏలినాటి శని అయినా వదులుకుందేమోగాని, ఈ గ్రహం వదల దంటారు.

అందువల్ల మైసూరులో మామ, అల్లుడు లోకసభకు ఒక దానికొకటి చుక్కెదురైన రెండు పార్టీల తరపున పోటీ చేయడంలో వింత లేదు. ఎటొచ్చీ, వీరు లోకసభలో రాజకీయాల మీద ఏ ఘర్షణ పడ్డా, ఇతర వివాదాలేవైనా వుంటే వాటిని అక్కడి వరకు తీసుకుపోకుండా వుంటే మంచిది!

ఎన్నికల తర్వాత - మారిపోయిన దేశస్వరూపం

నాల్గవ జనరల్ ఎన్నికల తర్వాత దేశ స్వరూపం మారిపోయింది. ఇది ఏదో కొన్ని ఎన్నికల ఫలితాలనుబట్టి చెబుతున్నదికాదు. కాంగ్రెసుకు కేంద్రంలో మెజారిటీ వచ్చినప్పటికీ మొత్తం రాష్ట్రాలలో కూడా ఒకవేళ దానికే మెజారిటీ వచ్చినా, పరిస్థితులు మాత్రం మారిపు చేపనడం తథ్యం.

దేశంలో ఎలాంటి మార్పులు వస్తాయనేది ఇప్పుడిప్పుడే చెప్పలేము. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలలో మిశ్రమ నాయకుల ఏకీకరణ, దేశభక్తి, ప్రజాస్వామ్యం ఇవి దేశ భవిష్యత్తు ఆధారపడింది.

జనసంఘం దేశభక్తిపరులను అనే భావానికే హెచ్చు ప్రాధాన్యతవుంది మన్నిలి ప్రభుత్వ స్థానసమ అనే మార్గమును కూడా భావింపబడింది.

కాగా, ఏకపక్ష పాలనవల్లనే అవినీతి, అనముద్రత, మతవాదాలకు దారితీసిందని ఇటీవల ఒక అభిప్రాయం దేశంలో వ్యాపించింది. ఇటీవల శ్రీ జయప్రకాశ్, రామమనోహర్‌లోహియా జాతీయ ప్రభుత్వాలను గురించి మాట్లాడుతున్నారు. అలాంటి ప్రభుత్వాలు కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఏర్పడాలని వారి వుద్దేశం. జాతీయ ప్రభుత్వమంటే ఏమిటో, దానిలో ఎవరు వుంటారో అన్న విషయాలలో వారిలో నిర్దిష్టమైన అభిప్రాయాలులేవు. పార్లమెంటులోను, శాసనసభలలోను వున్న ఏ పక్షాలకు చెందిన సమర్థులు, మేధావులైన వారందరితో జాతీయ ప్రభుత్వాన్ని మెజారిటీ పార్టీ నాయకులు ఏర్పాటు చేయాలన్నది వారి వుద్దేశమైనట్టు నేను అభిప్రాయపడుతున్నాను.

సిద్ధాంత రీత్యా ఇది సరైనా పరిష్కార మార్గంగానే కనిపిస్తుంది. అయితే, ఈ రూపంలో ఇది ఆచరణయోగ్యమని నేను భావిందను. పెక్కు క్లిష్ట సమస్యలపై విశేషవంతమైన విధానాలను నిర్ణయించవలసిన మంత్రి వర్గంలో చేరడానికి కేవలం సామర్థ్యం, నిజాయితీలు, అర్హతలు కాకూలవు. అలాంటి మంత్రివర్గం సమర్థంగా వ్యవహరించాలంటే, దానిలోచేరే వ్యక్తుల రాజకీయ, ఆర్థికాభిప్రాయాలు పార్లమెంటులోనేకాక మంత్రివర్గంలో సయితం మెజారిటీ సభ్యుల వుద్దేశాలకు, వారు తలవొగ్గి వుండగలగడం ముఖ్యం. పరస్పర విరుద్ధమైన రాజకీయ, ఆర్థికాభిప్రాయాలుగల వ్యక్తులతో ఏకపక్ష మంత్రివర్గ నిర్మాణంకంటె అసమర్థులైన మంత్రులతో ఏకపక్ష ప్రభుత్వ నిర్మాణమేనయం.

ఇటీవల దేశంలో జరిగిన కొన్ని సంఘటనలను బట్టిచూస్తే, కాంగ్రెసు శ్రేయస్సు దృష్ట్యానేమి, దేశ సంక్షేమం దృష్ట్యానేమి ఆ పార్టీ దేశంలోని ఒకటి రెండు పార్టీల, లేదా వర్గాల సహకారాన్ని పొందడం, వాటికి చెందిన సమర్థులను మంత్రి వర్గంలో చేర్చడం ఆ పార్టీకు, వర్గాలకు ఆమోదయోగ్యమైన విధానాలనే అమలు పరచడంపై దృష్టి దానికి రావడం అవసరమనిపిస్తున్నది.

ఇటీవల జరిగిన పార్లమెంటు, కొన్ని రాష్ట్ర శాసనసభల సమావేశాలలో ప్రతిపక్షాన్ని ఏకం కావడంవల్ల ఆ సమావేశాలు సరిగా సాగకపోవడం, గందరగోళాలు జరిగాయి. ఈ కలతవల్ల ప్రదర్శనలను, సత్యాగ్రహాలను, నిరాహార దీక్షలను ప్రతిపక్షాలన్నీ సమర్థించడానికి, ప్రత్యక్ష దర్శనాలకు దారితీశాయి.

మన ప్రజాస్వామ్య వ్యవస్థ భవిష్యత్తు దృష్ట్యా ఈ పోకడలకు స్వస్తి చెప్పవలసి వున్నది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడి

శ్రీ
కె. సంతానం

జాతీయ ప్రయోజనాలకంటె ఏ ఒక్క పార్టీ ప్రయోజనం అతీతంకాదన్న సమ్మతం ప్రజలకు కలిగినప్పుడే ఇది సాధ్యం. స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన మొదటి రెండు మంత్రివర్గాలలోను ఏ పార్టీకి చెందని జాన్‌మత్తాయ్, అంబేద్కర్, గోపాల స్వామి అయ్యంగార్, కె॥ షణ్ముఖం చెట్టి సమర్థులు. శీలంతులను చేర్చుకున్న విషయాన్ని ఇక్కడ జ్ఞాపకం చేయాలి.

ప్రజలు కేవలం ఏకపక్ష పాలన అనే సిద్ధాంతాన్ని వమ్ము ప్రాకులాడ్డంవల్ల ఏ పార్టీకి చెందాటి రాని రాష్ట్రాలలో లోగడ రాష్ట్రపతి పాలన రావడం జరిగింది. ఏకపక్ష పాలనకు ప్రత్యామ్నాయం రాష్ట్రపతి పాలనే అయితే, మన రాజ్యాంగం భగ్నం కావడానికి ఎంతో కాలం పట్టదు.

రెండు పార్టీలు బాగా బలీయంగా వున్న దేశాలలోనే ఏకపక్ష పాలన సిద్ధాంతం ఆచరణ సాధ్యం కాగలదు. అలాంటి దేశాలలో కూడా తీవ్రమైన రాజకీయ, ఆర్థిక సంక్షోభం వచ్చినప్పుడు మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. బ్రిటన్‌లో ఆర్థిక మాంద్యం సందర్భంలోను, జపాన్‌లో ప్రధాన పంథాగా సంగ్రామ సమయంలోను మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అమెరికాలో కూడా కొన్ని సార్లు, బడ్జెట్టులను కేవలం పార్టీ బలంతో నిర్ణయించలేరు. రెండు పార్టీల సమ్మతితోనే నిర్ణయిస్తారు. పశ్చిమ జర్మనీలో కూడా గత యుద్ధానంతరం మిశ్రమ ప్రభుత్వాలే ఏర్పడ్డాయి. ఇప్పుడు కూడా అక్కడి ప్రధాన పక్షాలైన క్రిస్టియన్, సోషల్ డెమొక్రాట్ పార్టీల మిశ్రమ ప్రభుత్వం వుంది.

కాగా, కేంద్రంలోను, రాష్ట్రాలలోను మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడితే మన దేశంలో పటిష్టమైన ప్రజాస్వామిక ప్రభుత్వ వ్యవస్థకు పునాదులు పడగలవు. ఇందుకు ప్రత్యామ్నాయం జాతీయసభలో గందరగోళాలు, వెలువల కట్లాటాలు, దేశంలో రాజకీయ అనిశ్చిత పరిస్థితి.

ఇటీవల మన దేశంలో కేంద్రం, రాష్ట్రాల సంబంధాలు మితిమీరిన స్థాయికి చేరుకున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ మరణానంతరం ప్రధాని ఎన్నికలలోనేమి, కీలక మంత్రిత్వ నిర్మాణంలోనేమి, రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిర్వహించిన పాత్రను చూస్తే, ముఖ్యమంత్రుల వలుకుబడిలో పడిపోయిన కేంద్ర జాతీయ వ్యవహారాలను సమర్థంగా నిర్వహించగలదా? అన్న అనుమానం కలుగుతున్నది. అందువల్ల రాష్ట్రాల వ్యవహారాలలో కేంద్రం ప్రేలు పెట్టకూడదు. కేంద్రం వ్యవహారాలలో రాష్ట్ర ముఖ్యమంత్రులు జోక్యం చేసుకోకుండా చూడాలి.

రాష్ట్రాలలో కాంగ్రెసేతర లేదా మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడితే వాటికి ఇతోధికమైన స్వపరిపాలనాధికార మివ్వక తప్పదు. లేకపోతే కేంద్రం ఒక రాష్ట్రాన్ని అతి ప్రేమతో చూస్తున్నదనో, మరొక రాష్ట్రాన్ని సవతి తల్లి ప్రేమతో చూస్తున్నదనో ఆరోపణలు వస్తాయి. జాతీయ రాష్ట్ర వ్యవహారాలమధ్య హద్దును నిర్ణయిస్తే, కేంద్రం, రాష్ట్రాల మధ్య సహృద్భావం పెంపొందుతుంది.

రాష్ట్రాలకు స్వయం పరిపాలన అంటే, వాటికి ఆర్థిక స్వేచ్ఛ లభించినట్లే. ప్రభుత్వోద్యోగులకు జీతాలు చెల్లించడానికి, పథకాలను అమలుపరచడానికి, ప్రజాకర్షకమైనవి, పథకాలకు కేటాయింపులు చేయడం సరికాదు. మైనారిటీలకు రక్షణ కల్పించడం కేంద్ర ప్రభుత్వం తన తన ప్రజాకర్షక పథకాలను తాకట్టు పెడుతుంది.

అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పురోగామి పరిపాలనకు తమ అభివృద్ధి ప్రణాళికలను తాకట్టు చేయకుండా అవిరామంగా పాటుపడాలి. అందుకు పరిపక్వత, దాక్షిణ్యం, ప్రాంతీయతలపై పట్టే అవకాశాన్ని అప్పగించాలి.

చివరకి, పరిపాలనలోని అన్ని స్థాయిలలోను అవినీతి, లంచగొండితనం, అసమర్థతలను కొలగించడానికి ప్రయత్నం జరగాలి. ప్రభుత్వోద్యోగులు రాష్ట్ర కట్టబెట్టినదాన్ని పరిపాలన ఒక ప్రత్యేక సమర్థమైన ఏర్పాట్లు చేస్తూనే మరొకవంక వారిలో క్రమశిక్షణను కాపాడడానికి గట్టిపర్యవేక్షణ తీసుకోవాలి.

లేకపోతే, చాంగ్-కై-షేక్ హయాం చివరి రోజులలో చైనాలో ఏర్పడిన పరిస్థితులే ఇండియాలో ఏర్పడవచ్చు.

లోకంతీరు

"నేను నెగ్గితే ఎంతో చేద్దామనుకున్నాను ఛా! ఛా! ప్రజలకి ఆ మహద్భాగ్యం లేదే!"

జనవాక్యం

మిశ్రమ ప్రభుత్వాల స్థాపనకు సూచన

కారణాలేమైనప్పటికి, దేశం మొత్తంపై కాంగ్రెసు పరిపాలనకు వ్యతిరేకత ప్రబలినది. ఫలితంగా పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసు పూర్తిగా ఓడిపోవడం. కొన్ని రాష్ట్రాలలో పాక్షికంగా గెలవడం. కేరళ, మద్రాసు వంటి కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాల మంత్రివర్గాలను ఏర్పాటుచేయ సందర్భం జరిగినది.

ఈ సందర్భంగా వెంటనే కాంగ్రెసు ప్రముఖులు సమావేశమై నిర్మాణాత్మకమైన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి అమలు చేయడం దేశానికి శ్రేయస్కరం.

పెద్దలు అంటిన అహమాన్నంకోసం కాని, పదవులకోసం కాని ప్రామాణిక, వాస్తవ నిష్పక్షతను పరిత్యాగం చేసికొని అసమానాన్నరమైన ప్రతి రాష్ట్రంలోకూడా నిష్కర్షగా మిశ్రమ ప్రభుత్వాలను ఏర్పాటుచేయడం సమంజసం.

ఆ పక్షాన ఈ పరివర్తన సందర్భాలను క్రియలో చేసివుంటవలసినది. ఈ పార్టీ ఆ పార్టీ అనేదేమీ లేకుండా అయారాష్ట్రాల సంఖ్యాబలాన్ని అనుసరించి మంత్రివర్గాలను ఏర్పాటుచేస్తే ఏ తగవులు వుండవు. కాదన్న పక్షంలో ప్రతి పక్షం వారైనా వుండవు. ప్రజలు కాంక్షించినట్టి అవకాశం ఏర్పడుతుంది.

తుమ్మల గోపాలకృష్ణయ్య,
కూచిపూడి, గుంటూరు జిల్లా.

అస్సాం అసెంబ్లీకి నల్గురు మాజీ డిటెన్యూల ఎన్నిక

గౌహతి, మార్చి 1 — 1965 డిసెంబర్‌లో ఇండియా, పాకిస్తాన్ మధ్య పోరాటం జరిగినప్పుడు రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయబడిన నల్గురు వ్యక్తులు అస్సాం అసెంబ్లీకి ఎన్నికైనారు.

వారిలో ముగ్గురు ఇండిపెండెంట్లుగా, ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. వారు నల్గురు కాంగ్రెసు వాదులను వోడించారు.

పార్టీ టిక్కెట్లు నిరాకరించగా, ఇండిపెండెంట్లుగా పోటీచేసి, ప్రదేశ్ కాంగ్రెసుచే బహిష్కృతులయిన 28 మంది కాంగ్రెసు వాదులలో ఒక్కరు మాత్రమే గెలవగలిగారు.

రాజస్థాన్‌లో మూడవ జనరల్ ఎన్నికలలో కంటె వారు మొదటి ఎన్నికలలో వెల్లడి కాగల అక్రమాలు ఇప్పుడు జైపూర్ వార్త.

పార్టీలలోనిష్యక్తి

ఎస్. కె. పాటిల్‌ను ఓడించిన

జార్జి ఫెర్నాండెజ్

ఎన్నికలలో తనకు ఎదురులేదని నిర్వివాదంగా శ్రీ పాటిల్‌ను ఓడించిన ఎస్. ఎస్. పి. అభ్యర్థి జార్జి ఫెర్నాండెజ్‌కు అందరికీ తెలిసినట్టు ఎవరికీ పరిచయం అక్కరలేదు. ఆయన ఎక్కడ నుంచి వచ్చాడు, ఎలా వచ్చాడు అనేదే ఎవరికీ తెలియదు. ఆయన ఎక్కడ పుట్టాడు, ఎక్కడ పెరిగాడు, ఎక్కడ చదువుకున్నాడు అనేదీ ఎవరికీ తెలియదు. ఆయన ఎప్పుడు ఎక్కడ ఉద్యోగం చేశాడు, ఎప్పుడు ఎక్కడ ఉద్యోగం మానేశాడు అనేదీ ఎవరికీ తెలియదు. ఆయన ఎప్పుడు ఎక్కడ ఉద్యమాలు నడిపాడు, ఎప్పుడు ఎక్కడ జైలుకు వెళ్ళాడు అనేదీ ఎవరికీ తెలియదు. ఆయన ఎప్పుడు ఎక్కడ పెళ్ళి చేసుకున్నాడు, ఆయన భార్య ఎవరు, ఆమె ఎక్కడ పుట్టింది, ఎక్కడ పెరిగింది, ఎక్కడ చదువుకుంది, ఆమె ఎప్పుడు ఎక్కడ ఉద్యోగం చేసింది, ఎప్పుడు ఎక్కడ ఉద్యోగం మానేసింది

భారతదేశానికి పశ్చిమజర్మనీ ఋణం

45 కోట్ల రూపాయల మేరకు

న్యూఢిల్లీ, మార్చి 1— పశ్చిమజర్మనీ భారతదేశానికి రు 45 కోట్ల ఋణసహాయాన్ని ఇస్తున్నది

ఈ సందర్భంలో నిన్న చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి పై ఋణంలో రు. 34 కోట్లు ప్రాజెక్టేతర సహాయంగా వుంటుంది.

ఇండియా రు. 34 కోట్ల మేరకు ఈ ఋణం మంచి పరిశ్రమలకు అవసరమైనయంత్రాలను,విడిభాగాలను తెప్పించుకొని తన పరిశ్రమల ఉత్పాదక శక్తిని హెచ్చించుకొనవీలవుతుంది.

పశ్చిమజర్మనీ ప్రభుత్వ ప్రతినిధి ఈ ఒప్పందంపై ఢిల్లీలోని ఆదేశరాయబారి బారన్ డిహాన్ మిరిబాక్ సంతకం చేశారు. 1966-67 సంవత్సరానికి భారత సహాయక దేశాలు వాగ్దానం చేసిన 90 కోట్ల డాలర్ల ఋణంలో భాగంగా పశ్చిమజర్మనీ ఈ ఋణాన్ని ఇస్తున్నదని. ఇందులో రు. 5.62 కోట్లు ఎరువులను కొనుగోలుకు. రు. 7.5 కోట్లు విద్యుత్ కార్యక్రమాలకుగాను వాడుకొనవచ్చునని అయన తెలిపారు.

భారత ప్రభుత్వం తరపున ఈ ఒప్పందంపై సంతకం చేసిన ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. జగన్నాథన్ బాన్ ఈ సహాయాన్ని స్వీకరించుకు కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.

భారత సహాయక దేశాలలో అమెరికా తర్వాత పశ్చిమజర్మనీయే అధికంగా భారతదేశానికి సహాయాన్ని ఇస్తున్నదని శ్రీ జగన్నాథం అన్నారు.

ఈ ఋణ ఒప్పందం షరతులు చాల సరళంగావున్నాయి. 25 ఏండ్లలోగా ఈ డబ్బు చెల్లించాలి. వడ్డీ మూడు శాతం మాత్రమే. ఏడు సంవత్సరాల తర్వాత రుణం చెల్లింపు ప్రారంభమవుతుంది. దీనివి కలుపుకొని పశ్చిమ జర్మనీ భారతదేశానికి ఇచ్చిన మొత్తం ఋణం రు. 751 కోట్లు. రూర్కెలా ఉక్కు కర్మాగారం. ఎరువుల కర్మాగారాలు, నైవేలి బ్రౌన్‌కోల్ మైనింగ్ కార్పొరేషన్ ప్లాంటు, నైవేలిఎరువుల ప్రాజెక్టు దుర్గాపూర్ విద్యుచ్ఛక్తి కేంద్రం, మైసూర్ ఐరన్ స్టీల్ వర్క్సు, కళింగ ఉక్కు ఇనుము కర్మాగారం. కార్గిలిబొగ్గు శుద్ధికర్మాగారానికి పశ్చిమ జర్మనీ ఆర్థికంగా సహాయపడింది.

ఓడిపోయిన కేంద్రం, రాష్ట్రాల మంత్రులు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28— దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వ మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు కలిసి మొత్తం 100 మంది ఓడిపోయారు.

ఇలా ఓడిపోయినవారిలో రాష్ట్ర ముఖ్యమంత్రులు నలుగురు. కేంద్ర మంత్రివర్గం లోని కేబినెట్ మంత్రులు ఐదుగురు వున్నారు.

వీరిలో ఆర్థికవ్యవహారాల కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి, ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ లు.

ఓడిపోయిన కేంద్రమంత్రులలో మిగతా ఇద్దరు, వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయ్ షా, పరిశ్రమల మంత్రి శ్రీ డి. మోదర్ సంజీవయ్య.

శ్రీ సంజీవయ్య ఇనుము, ఉక్కుశాఖ స్టేట్ మంత్రి టి. టి. ఎస్. సింగ్‌లు రాజ్యసభ సభ్యులు. లోకసభ ఎన్నికల ఫలితాల ప్రకటనవల్ల వీరి రాజ్యసభ సభ్యత్వానికి ఏమాత్రం భంగం కలుగలేదు.

ఓడిపోయిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు: తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం పంజాబ్ ముఖ్యమంత్రి గ్యాని గురుముఖ్‌సింగ్ ముసాఫిర్. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్. బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహె.

బంగ్లా కాంగ్రెసు నాయకుడు శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ చేతులో శ్రీ సేన్ ఓడిపోయారు.

ఎన్నికలలో విజయం సాధించిన కేంద్ర మంత్రులు, రాష్ట్రాలమంత్రులలో అగ్రస్థానం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి. ఈమె కాక ప్రతిపక్షాల కాకిడిని తట్టుకొని గెల్చిన మంత్రులలో కేంద్ర మంత్రులు శ్రీ వై. బి. చవాన్, సర్దార్ స్వర్ణసింగ్, శ్రీ జగజీవన్ రామ్. శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ సత్య నారాయణసిన్హా, శ్రీఫక్రుద్దీన్ అలీఅహ్మద్. శ్రీ అశోకమెహతాలు. గెలిచిన రాష్ట్రముఖ్యమంత్రులలో శ్రీ పి. సి. భాయక్ (మహారాష్ట్ర) శ్రీ డి. పి. మిశ్రా (మధ్యప్రదేశ్) శ్రీ బ్రహ్మానందరెడ్డి (ఆంధ్రప్రదేశ్) శ్రీ బి. పి. చాలిహా (అస్సాం) శ్రీ సదాశివ త్రిపాఠి (ఒరిస్సా) శ్రీ హితేంద్రదేశాయి (గుజరాత్) శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా (రాజస్థాన్). శ్రీ భగవత్ దయాళ్. శర్మ (హర్యానా). శ్రీ గులాం మహమ్మద్ షాదిక్ (కాశ్మీర్) శ్రీమతి సుచేత కృపాలానీ (ఉత్తరప్రదేశ్)లు వున్నారు.

రాష్ట్రపతి, స్పీకర్ పదవులపై శ్రీ నాథ్‌పాయ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 1—రాష్ట్రపతి, లోకసభ స్పీకర్ పదవులను కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులతో నింపడం తగదని. జాతీయ అభిప్రాయాన్ని జాతి ఐక్యతను, గౌరవాన్ని విస్మరించడం, ఉద్రిక్తమైన వ్యక్తులను మిగతా పార్టీలతో సంప్రతించి ఎన్నుకోవాలని ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ సూచించా .

ఢిల్లీలో దోమలు పెరగడానికి దోహదమిచ్చే పరిస్థితులను నివారించే నిమిత్తం ఓరికొనడగు చర్యలను సూచించడానికి ఆరోగ్య మంత్రిత్వశాఖ ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించింది.

'ప్రజలలో రాజకీయ చైతన్యమే కాంగ్రెసు ఓటమికి కారణం'

ప్రతిపక్షాల నాయకుల అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 1 —

భారత ప్రజలలో రాజకీయ చైతన్యం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్న కృత నిశ్చయం వారిలో కలగడం ఎన్నికలలో కాంగ్రెసు ఓటమికి కారణాలని అయిదు ప్రధాన ప్రతిపక్షాల నాయకులు ఆరోపించారు

ఈ ప్రతిపక్షాల నాయకులు శ్రీయుతులు డాంగే [మితవాద కమ్యూనిస్టుపార్టీ], ఎస్. ఎన్. ద్వివేది, (పి.ఎస్.పి), నంబూద్రిపాద్ (అతివాద కమ్యూనిస్టు) హుమయూన్ కబీర్ (జనకాంగ్రెసు), బలరాజ్ మధోక్ (జనసంఘం).

ఈ నాయకులతో యు ఎన్. ఐ. వార్తా సంస్థ విడివిడిగా ఇంటర్వ్యూలు జరిపి ది, ప్రశ్నలకు వారు దిగువ విధంగా సమాధానమిచ్చారు.

ప్రశ్న : ఎన్నికలలో కాంగ్రెసు ఓటమిని మీరెలా భావిస్తున్నారు?

డాంగే : కాంగ్రెసు అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలే దాని ఓటమికి కారణం. ప్రజాస్వామికోద్యమం పటిష్ఠంగా వున్నందువల్ల కాంగ్రెసు ఓడిపోయి అభ్యుదయ ప్రజాస్వామ్య శక్తులు గెలిచాయి

ద్వివేది : ఇది భారత ప్రజలలో చైతన్యానికి నిదర్శనం. భారత ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ప్రజలు కృతనిశ్చయంతో వున్నట్టు దీనివల్ల విదితమవుతున్నది.

కొత్త లోకసభ సమావేశం సమస్య

కేంద్ర మంత్రులతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 1—(ప్రస్తుత లోకసభ రద్దుకు ఆర్డినెన్సును గురించి నిన్నటి పత్రికలలోనే సవిస్తరంగా ప్రచురించాము. మిగతా వివరాలు ఇక్కడ పొందుపరుస్తున్నాము—ఎడిటర్.)

పార్లమెంటు సమావేశాన్ని ప్రస్తుతం జరపడంలో అర్థంలేదన్న ప్రతిపక్షాల నాయకుల అభిప్రాయాన్ని ప్రభుత్వం తిరస్కరించినదని నే డిక్కడ అధికారవర్గాల ప్రకటన వెలువడింది.

లోకసభ సత్వర సమావేశానికి గల ఇబ్బందులను ఆర్డినెన్స్‌ద్వారా తొలగిస్తారు. లోకసభ సమావేశం ఫిబ్రవరి మూడవ తేదీన జరగవలసి వున్నది. ఇంతకంటె ముందు జరపడానికి వీలుగా ఈ ఆర్డినెన్సు ఎన్నికల చట్టాన్ని తగుపరిచింగా కనబడ్డుంది.

ప్రభుత్వం నేడు గైకొన్న నిర్ణయంవల్ల మార్చి 12 వ తేదీన జరిగే కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశం ముగిసిన కొద్దిరోజులకే కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేయగలదిని భావించవచ్చు.

కొత్త లోకసభను త్వరలో సమావేశపరచాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని అధికారరీత్యా ప్రకటించకముందు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ విషయమై తన సహచరులతో సంభాషణలు జరిపారు.

శ్రీ డాంగే, శ్రీ గోపాలన్, శ్రీ మసానీ లతోసహా పలువురు నాయకులను కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈవిషయమై సంప్రతించారని. వారందరూ ప్రభుత్వ నిర్ణయంపట్ల హర్షం ప్రకటించారని తెలుస్తున్నది.

ప్రస్తుత లోకసభను రద్దుచేసి కొత్తలోకసభను నిర్ణీతంత ఈలలో సమావేశపరచాలని ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ నాథ్ పాయ్ కడదినరెండు రోజులనుంచి ప్రచారం చేస్తున్నారు. ఈ విషయమై ఆయన రాష్ట్రపతిని, ప్రధానిని కూడా కలుసుకొన్నారు.

శ్రీ నాథ్‌పాయ్ ప్రతిపాదనను శ్రీ ఎస్. సి. ఫట్నీస్, మితవాద కమ్యూనిస్టు పార్టీ, జనసంఘాల మద్దతు లభించింది.

ప్రభుత్వ నిర్ణయంపై వ్యాయశాఖ చేసిన ప్రకటనలో ఇలా వుంది :

"లోకసభ నియోజకవర్గాలలో తాలవాటి పరిశీలను ప్రకటించడం పూర్తి అయిన తర్వాత, ప్రస్తుత లోకసభలో పార్లమెంటు సమావేశాన్ని జరపడంవల్ల ప్రయోజనం లేదని అనేక ప్రతిపక్షాల నాయకుల వద్ద నుంచి ప్రతిపాదనలు అందాయి.

"ప్రస్తుత లోకసభను రద్దుచేసి, కొత్త లోకసభను వెంటనే నిర్మించి, సాధ్యమైనంత త్వరలో సమావేశపరచాలని వీరు సూచించారు.

"ఈ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొనివారిలో కొంతమంది రాష్ట్రపతిని కలుసుకొన్నారు.

"ప్రభుత్వం కూడా ప్రతిపక్షాల నాయకులను సంప్రతించింది. వారందరూ ఈ ప్రతిపాదనకు తమ అమోదాన్ని తెలిపారు.

"ఈ పరిస్థితులలో ఈ ప్రతిపాదనను అమోదించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

కాని, ఎన్నికల చట్టానికి స్వల్ప సవరణ చేయకుండా కొత్త లోకసభను సత్వరమే నిర్మాణం చేయడానికి వీలులేదు. కనుక ఇబ్బందిని తొలగించడానికి రాష్ట్రపతి ఆర్డినెన్సును జారీచేయనున్నారు.

"ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని 73 వ సెక్షన్‌ను సవరించడానికి ఈ ఆర్డినెన్సు ఉద్దేశింపబడినది."

కేంద్ర మంత్రులతో ప్రధాని చర్చలు

ప్రస్తుత లోకసభ సమావేశాన్ని రద్దు చేయాలని నిర్ణయించిన కారణంగా తీసుకొనవలసిన చర్యలను గురించి ప్రధాని ఇందిర నేడు తన మంత్రివర్గ సహచరులతో సంప్రతింపులు జరిపారు.

పార్టీ నాయకత్వానికి జరగనున్న పోటీలో ఇందిరాగాంధిని ఎంతమంది బలపరచగల రని కూడా మంత్రులు అంచనా వేసినట్టు తెలుస్తున్నది.

ఈసమావేశంలోహోంమంత్రిశ్రీచవాన్, రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్, ప్రణాళిక మంత్రి శ్రీ అశోకమెహతా, విదేశాంగశాఖ మంత్రి శ్రీదినేశ్‌సింగ్‌లు పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ

నాయకుడుగా శ్రీ బ్రహ్మానందరెడ్డినే ఎన్నుకోవాలని కృష్ణాజిల్లా శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 28—శ్రీ టి.వి. ఎస్. చలపతిరావుతోసహా 12 మంది కృష్ణాజిల్లా కాంగ్రెసు శాసనసభ్యులు నేడొక పత్రికావేశాన్తూ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా శ్రీ బ్రహ్మానందరెడ్డినే ఎన్నుకోవాలని విజ్ఞప్తిచేశారు.

ఈ విజ్ఞప్తి ప్రకటనపై సంతకాలు చేసినవారు శ్రీ మరిపిళ్ళ చిట్టి, శ్రీ వెలివెల నీలారావయ్య, శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ, శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశేషి, పి. హెచ్. వెంకటరావు, శ్రీ అక్కినేని భాస్కరరావు, శ్రీ కె. సోమేశ్వరరావు, శ్రీ పి.లక్ష్మణరావు, శ్రీ ఎ తోసప్, శ్రీ జి. కృష్ణమూర్తి, శ్రీమతి వి. కమలాకుమారి

నాగపూర్ - హౌరా లైనులో రైలు దోపిడీకి దుండగుల యత్నం

అడ్డు వచ్చిన గార్డును కత్తితో పొడిచి పారిపోయిన ఉదంతం

వైజాగ్, మార్చి 1— సోమవారం నాటి రాత్రి గయ - కాకినాడ ప్యాసెంజరు రైలును ఆపి దోచుకోవడానికి ప్రయత్నించిన పాయధ దుండగుల బృందం రైలు గార్డును పొడిచి చంపివట్టు నేడు ఆగ్నేయ రైల్వే అధికారులు అందజేసిన వర్తమానం ద్వారా తెలుస్తున్నది.

దొంగలు రైలును నాగపూర్-హౌరా లైనులోని రాజహరస్వన్. నిని స్టేషన్లమధ్య అలారం గొలుసును లాగి ఆపివేసినట్టు తెలుస్తున్నది.

గొలుసును లాగిన పెద్దెవడ్డకు గార్డు రాగా, దొంగలు గార్డుపై దుమికి. ఆయనను కత్తితో పొడిచారు. గార్డును రక్షించడానికి ప్రయత్నించిన ట్రావెలింగ్ టికెట్ కలెక్టర్లపై కూడా దొంగలు దాడి చేసి వారిని దోచుకున్నారు.

గార్డువాన్ మంచి డబ్బు పెట్టెను కదల్చడానికి చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో దొంగలు ప్రక్కనేవున్న అడవులలోనికి పారిపోయారు.

కత్తిదెబ్బ తిన్న గార్డును అనుపత్రికి తీసుకొని వెడుతుండగా, ఆ గార్డు మార్గంలోనే మరణించారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ

నాయకునిగా శ్రీ అజేంద్రనాథ్ దాసు గుప్తా ఎన్నిక

కలకత్తా, మార్చి 1— పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడుగా ప్రస్తుత పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అజేంద్రనాథ్ దాసుగుప్త ఎన్నికైనారు.

పానిపట్ దొమ్మీ కేసు

నిందితులు నిర్దోషులని తీర్పు

కర్నాల్, ఫిబ్రవరి 28-పానిపట్ దొమ్మీ కేసులో నిందితులు 20 మంది నిర్దోషులని పెనన్స్ జడ్జి తీర్పు యిచ్చారు. ఈ ఇరవై మంది నిందితులలో శ్రీ రఘువీర్‌సింగ్. మునిసిపల్ కమిషనర్ శ్రీ శ్రీధరసింగ్ లాంటి ప్రముఖులు కూడా వున్నారు.

బీహార్ ఐక్యసంఘటన నాయకుడుగా జనక్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ సిన్హా ఎన్నిక

పాట్నా, ఫిబ్రవరి 28—

బీహార్ అసెంబ్లీలో ఐక్యసంఘటన నాయకుడుగా జనక్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ మహామాయాప్రసాద్ సిన్హా ఎన్నికయారు.

బీహార్ అసెంబ్లీలోని మొత్తం 318 స్థానాలలో ఈ ఐక్య సంఘటన బలం 270.

రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్షాలు మూడు రోజులపాటు సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత నేటి రాత్రి ఈ నిర్ణయానికి వచ్చినవి.

జనక్రాంతిదళ్ కొత్తగా ఏర్పాటైన పార్టీ.

ఎస్.ఎస్.పి.కి చెందిన శ్రీ కర్పూరి, ఠాకూర్ ఉపనాయకుడుగా ఎన్నికయ్యారు.

ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వం

ఏర్పాటుకు ప్రతిపక్షాల సన్నాహాలు

లక్నో ఫిబ్రవరి 28— ప్రతిపక్ష నాయకులు, ఇండిపెండెంట్ల సమావేశం నేడిక్కడ జరిగింది. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే చర్యలను కొనసాగడానికి ఈ సమావేశం నిర్ణయించింది

ప్రతిపక్షాల మిశ్రమ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, ఆ ప్రభుత్వం అమలుచేయడానికి కనీస కార్యక్రమాన్ని రూపొందించేందుకు ప్రతి ప్రతిపక్షం ఒక ముసాయిదాను సమర్పించాలన్న అంశంపై ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఒక అంగీకారానికి వచ్చారు.

ప్రస్తుత ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని ప్రజలచేత తిరస్కరించబడిన ఈ ప్రభుత్వం అధికారంలో వుండడానికి ఎలుకమాత్రం తగదని ఈ సమావేశం కోరింది.

సోవియెట్ రక్షణ ప్రథమ ఉపమంత్రి మార్షల్ జఖరోవ్

న్యూఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28— సోవియెట్ యూనియన్ సైనిక ప్రధానాధికారి రక్షణ శాఖ ప్రథమ ఉపమంత్రి మార్షల్ జఖరోవ్ ప్రత్యేక విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు అయన ఇండియాలో తొమ్మిది రోజులపాటు పర్యటిస్తారు.

మార్షల్ జఖరోవ్‌కు పాలం విమానాశ్రయంలో భారత సైనిక ఏధానాధికారి జనరల్ పి. పి. కుమారమంగళం, నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ భటర్జీ, వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ స్వాగతం చెప్పారు.

రక్షణ సైనికాధికారి విమానాశ్రయం నుంచి వెళ్ళేముందు జమ్మూ-కాశ్మీర్ రైఫుల్స్ ఎలానికి చెందిన 50 మంది జవాన్‌లు సమర్పించిన గౌరవ వందనం స్వీకరించారు.

మార్షల్ జఖరోవ్‌వెంట ఆయన సతీమణి, కొందరు సోవియెట్ సాయధ బలాల ఉన్నతాధికారులు వున్నారు.

సోవియెట్ ప్రతినిధివర్గం రాజధానిలో రెండు రోజులు వుంటుంది. మార్షల్ జఖరోవ్ ఆ సమయంలో ఇక్కడుండుమంత్రివి, త్రివిధ బలాధిపతులను కలుసుకుంటారు.

మార్చి రెండవ తేదీ మార్షల్ జఖరోవ్ డెహ్రాడూన్‌లోని భారత సైనిక సదస్సును సందర్శిస్తారు తర్వాత పూనాలోని జాతీయ రక్షణ పరిషత్తునుకూడా పరిశీలిస్తారు. ఆయన బొంబాయి, అగ్రాలను కూడా సందర్శిస్తారు. ఆయన మార్చి 12వ తేదీన ఢిల్లీలో రెండు రోజుల తర్వాత స్వదేశానికి బయలుదేరి వెడతారు.

యు. పి. ఉద్యోగుల కరవుభత్యం

ఏకసభ్య సంఘం తాత్కాలిక సిఫారసులకు ప్రభుత్వం ఆమోదం

లక్నో, ఫిబ్రవరి 28—రాష్ట్రఉద్యోగుల కరవుభత్యం విషయంలో ఏకసభ్య సంఘం చేసిన తాత్కాలిక సిఫారసులను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నేడు ఆమోదించింది.

వెలకు 99 రూపాయల వరకు జీతం వచ్చేవారికి ఆరురూపాయలు. 299 రూపాయలవరకు జీతంవచ్చే వారికి తొమ్మిది రూపాయలు. 500 రూపాయల వరకు జీతం వచ్చేవారికి 12 రూపాయలు కరవుభత్యం ఆదనంగా ఇవ్వాలని ఏకసభ్య సంఘం సిఫారసు చేసింది.

1967 జనవరి ఒకటవ తేదీనుంచి ఈ సిఫారసులు అమలుకు వచ్చినట్టు పరిగణిస్తారు.

ఇందిర నేడు తన మంత్రివర్గ సహచరులతో సంప్రతింపులు జరిపారు.

లోకతంత్రం

"ఈ సారికి చెప్పలేనుగాని, వచ్చే ఎన్నికల తర్వాత మాత్రం, మీకు మంత్రిపదవి ఖాయం!"

కమ్యూనిస్టు వర్గాల ఐక్యత

ఎంత అవసరమో ఈ ఎన్నికలు నిరూపించాయని శ్రీ రాజశేఖరరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 28— జనరల్ ఎన్నికలు మితవాద కమ్యూనిస్టులకాని, అతివాద కమ్యూనిస్టులకాని సహకరించకుంటూ సహజీవనాన్ని గడపాలని, లేకుంటే అవి మనుగడలవని నిరూపించాయని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి తెలిపారు.

కమ్యూనిస్టు వర్గాల ఎలికలవల్ల కాంగ్రెసును అధికారం నుంచి తొలగించగల చారిత్రక అవకాశాన్ని అని కోల్పోయాయని ఈ ఎన్నికలు నిరూపించాయని ఆయన అన్నారు. సిద్ధాంత సంబంధమైన విభేదాలు ఆస్థాయిలో నే పరిష్కరించుకోవాలికాని. ఎన్నికల స్థాయిలో పరస్పర విధ్వంసనానికి పోరాడి ప్రజాఉద్యమాలలో చీలికలు తేరాదని శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు.

కమ్యూనిస్టు వర్గాలలో విభేదాలవల్ల కాంగ్రెసు స్వతంత్రపార్టీ లాభపడ్డాయన్నారు.

అతివాద కమ్యూనిస్టులు ఈ ఎన్నికలకు మితవాద కమ్యూనిస్టులను ఓడించి కమ్యూనిస్టు ఉద్యమానికి తామే హక్కుదారులమని ప్రాతినిధ్యం వహించు జాతీయవాద మితవాద కమ్యూనిస్టు నాయకులను అడించడానికి హేయమైనవిధానాలను అనుసరించడానికి కూడా వెనుకాడ లేదని శ్రీ రాజశేఖరరెడ్డి ఆరోపించారు. ఈ ఎన్నికలలో వలు యియోజక వర్గాలలో మితవాద, అతివాద కమ్యూనిస్టు అభ్యర్థులకు వచ్చిన ఓట్లను కలిపి చూస్తే కాంగ్రెసు అభ్యర్థులకు వచ్చిన వాటికన్నా అవి ఎంతో ఎక్కువ ఉన్నాయని. కలసి పోటీచేస్తే కాంగ్రెసును సులభంగా ఓడగొట్టేవారమని చీలికలవల్ల పార్టీకి చాలా నష్టం కల్గిందని ఆయన అన్నారు. ఈసందర్భంగా మంగళగిరి. మిర్యాలగూడెం, బూరు నింగనమల, రామన్నపేట నియోజక వర్గాలలో పోలయిన ఓట్ల వివరాలను పేర్కొన్నారు.

కమ్యూనిస్టువర్గాలలో చీలికలు

నష్టాన్ని కలిగించాయని శ్రీ డాంగే వివరణ

త్రివేంద్రం, ఫిబ్రవరి 28— అంగీకృత కార్యక్రమం విధానం ప్రాతిపదికగా తమ పార్టీ పార్లమెంటులో మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీతో కలసి పనిచేయగలదని మితవాద కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే ఇక్కడ పేర్కొన్నారు.

పార్టీ రెండుగా చిలిపోవడానికి ఎవరు ముందుకు వచ్చారో ఇప్పుడుకూడా ఈ విషయమై వారే ముందుకు రావాలని శ్రీ డాంగే సూచించారు.

కమ్యూనిస్టు పార్టీ రెండుగాచీలి వుండకపోతే పెక్కు రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీ ఎక్కువ స్థానాలను గెలవడమేకాక లోకసభలో ప్రధాన ప్రతిపక్షంగా వచ వుండేదని శ్రీ డాంగే అన్నారు. నేటి ఉదయం ఇక్కడకు అయన వచ్చారు.

ఈ ఎన్నికలు దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక శక్తులను ముందుకు తీసుకొని వెళ్ళాయని తాను త్రివేంద్రానికి ప్రజాస్వామ్య మిశ్రమ ప్రభుత్వ నిర్మాణంలో మితవాద కమ్యూనిస్టుల పాత్ర గురించి చర్చించడానికి వచ్చానన్నారు. కేరళలో ఏర్పడే కొత్త ప్రభుత్వం కాంగ్రెసు ప్రభుత్వం కన్నా వందరెట్లు బాగుండగలదని డాంగే అన్నారు.

శ్రీ కృష్ణమీనన్ పోటీచేసిన ఈశాన్య బొంబాయి నియోజకవర్గంలో జరిగిన పోలింగ్‌లో అక్రమాలు వున్నాయని అంటారా? అని ఒకరు ప్రశ్నించగా ఒక్క ఈశాన్య బొంబాయిలోనేకాదు పెక్కుచోట్ల అక్రమాలు జరిగాయని శ్రీడాంగే అన్నారు.

విమానాశ్రయం నుంచి డాంగేను ఊరేగింపుగా తీసుకొని వెళ్ళారు.

అసెంబ్లీకి కాశ్మీర్ మంత్రి శ్రీ అయూబ్‌ఖాన్ ఎన్నిక

జమ్మూ, ఫిబ్రవరి 28— కాశ్మీర్ రెవిన్యూ మంత్రి శ్రీ అయూబ్‌ఖాన్ గులాబ్‌గర్ నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి ఎన్నికైనట్టు నేడిక్కడ ప్రకటించబడినది.

జమ్మూ జిల్లాలోని నాల్గు అసెంబ్లీ నియోజక వర్గాలలో వోట్లు లెక్కింపును ప్రతిపక్ష అభ్యర్థులు ఫిబ్రవరి 27 వ తేదీన బహిష్కరించినట్టు జమ్మూ వార్త.

"ప్రధాని పదవికి పోటీ అనివార్యం కావచ్చు"

శ్రీ అతుల్ ఘోష్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28— ప్రధాని పదవికి పోటీ తప్పకపోవచ్చునని పశ్చిమ బంగాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్య ఘోష్ నేడు సూచన ప్రాయంగా తెలిపారు.

శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్న తర్వాత విలేకరులతో ఆయన ప్రసంగిస్తూ తమ పార్టీ నాయకుడు ఎన్నిక విషయం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి వదిలిపెట్టవలసి వుంటుందన్నారు.

పార్టీనాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిపించడానికి తాను యత్నిస్తున్నానని శ్రీకామరాజ్ ప్రకటించారు.

శ్రీ మొరార్జీ దేశాయి నాయకత్వానికి పోటీ చేయవచ్చునని కూడా శ్రీ అతుల్ ఘోష్ సూచించారు.

తాను పోటీచేయనున్నట్టు శ్రీ దేశాయ్ స్పష్టంగా చెప్పలేదని. అయితే ఆయన పోటీ చేయగలరన్న అభిప్రాయం తనకు కలిగినదని శ్రీ ఘోష్ అన్నారు.

ప్రధాని ఇందిరా తాను పోటీ చేయనున్నట్టు ఇదివరకే తెలిపారు.

శ్రీ అతుల్యఘోష్ నేడు కలకత్తా వెళ్ళడానికి ముందు ప్రధాని ఇందిరా గాంధిని కూడా కలుసుకున్నారు.

ప్రధాని పదవికి శ్రీమతి ఇందిరాగాంధిని బలపరచవలసిని లోగడ మీరు చేసిన ప్రకటనకే కట్టుబడి వుంటారా అని అడుగగా శ్రీ ఘోష్ సమాధానమిస్తూ తాను పార్లమెంటుకు ఎన్నిక కాగలన్న భావంతో ఆ ప్రకటన చేశానని ఇప్పుడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులు ఎవరికివారే ఈ అంశాన్ని నిర్ణయించుకోవాలని అన్నారు.

శ్రీ కామరాజ్ వైఖరి

ప్రధాని పదవికి మీ అభ్యర్థి ఎవరని శ్రీ కామరాజ్‌ను అడిగగా ఆయన సమాధానమిస్తూ, అందరూ తమ అభ్యర్థి లేనందు విలేకరి: లోగడ నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రుల్ వారసుల ఎన్నిక విషయంలో కిట్టని పరిస్థితి ఏర్పడినపుడు మీరు ప్రముఖపాత్ర వహించారు ఇప్పుడు పార్టీలో ఎవరికికోచిన అభ్యర్థిని వారు బలపరచడానికి అనుమతిస్తారా?

కామరాజ్: నేను ఏకగ్రీవ ఎన్నిక కోసం యత్నిస్తున్నానని ఇదివరకే చెప్పాను.

నేడు శ్రీకామరాజ్‌ను కలుసుకున్నవారిలో రక్షణ మంత్రి స్వర్ణసింగ్, హోం మంత్రి చవాన్, శ్రీ నందాలు వున్నారు.

నాయకుని ఎన్నిక

ఢిల్లీలో సన్నాహాలు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28—మార్చి 12 న జరిగే కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుని ఎన్నికకు పార్టీ అధ్యక్షుడు శ్రీ సదాశివరియట్ సన్నాహాలు ప్రారంభించింది.

ఈ విషయమై శ్రీ సాదిక్ అలీతో చర్చలు జరిపిన శ్రీ రమణాధసింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ. నాయకుని ఎన్నికలో గత ఏడాది అనుసరించిన విధానాన్నే ఈ ఏడాదికూడా అనుసరిస్తారని చెప్పారు.

ప్రధాన రిటర్నింగ్ ఆఫీసర్‌గా మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ నియమితులయ్యారు. ఈయనకు, ముగురు సీనియర్ పార్టీ సభ్యులు శ్రీ హేమ్‌వాత్, శ్రీమతి వయొలెట్ అల్వా. శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్‌లు సహాయంచేస్తారు.

ఎన్నిక ఏకగ్రీవంగా జరగకపోతే, కొత్తగా ఎన్నికైన లోకసభ సభ్యులు, రాష్ట్రసభలోని 168 మంది కాంగ్రెసు సభ్యులు "రహస్య ఓటింగ్" పద్ధతి ద్వారా నాయకుని ఎన్నుకుంటారు.

వియత్నాం శాంతి చర్చలకు విల్సన్, కోసిగిన్‌ల ద్వారా జరిగినకృషి

హానోయ్ మూగనోమువల్ల విఫలమైనట్టు అమెరికా వైస్-ప్రెసిడెంట్ హంఫ్రీ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 1—

వియత్నాం శాంతి సంభాషణల విషయంలో బ్రిటిష్ ప్రధాని విల్సన్, సోవియెట్ ప్రధాని కోసిగిన్‌ల ద్వారా ఇటీవల అమెరికా పంపిన ప్రతిపాదనలను హానోయ్ ఖాతరు చేయలేదని వైస్ ప్రెసిడెంట్ హ్యూబర్ట్ హంఫ్రీ నిన్న మియామిలో చెప్పారు.

ఫ్లారిడాలో కార్మిక సంఘం కార్యవర్గం సమావేశానికి హాజరైన తర్వాత పత్రికల వారితో మాట్లాడుతూ వియత్నాం సమస్య పరిష్కారానికి అమెరికా చేసిన కృషిని గురించి ఆయన వివరించారు.

వియత్నాం శాంతి సంభాషణలకు హానోయ్‌ను ఒప్పించడానికి విల్సన్, కోసిగిన్‌లు కృషి చేశారని హంఫ్రీ చెప్పారు. ఆ నాయకు లిరువురూ వియత్నాం సమస్య పరిష్కారానికి అమెరికా ఒక సూచన చేసేటట్టు చేయడానికి కృషి చేశారని కూడా ఆయన అన్నారు.

అయితే వారు అమెరికాను ఏమి కోరినదీ హంఫ్రీ వివరించలేదు. (ఉత్తర వియత్నాంపై విమానదాడుల నాల్గు రోజుల విరామాన్ని పొడిగించవలసిందిగా కోరివుండవచ్చునని అనుకుంటున్నారు.) వారి అభ్యర్థన మేమ అమెరికా అంగీకరించిందని ఆయన అన్నారు.

ఈ విషయమై హానోయ్ నుంచి తగు సమాధానం పొందడానికి విల్సన్, కోసిగిన్‌లు యత్నించారని కాని వారికి తగు సమాధానం రాలేదని హంఫ్రీ చెప్పారు.

ఇండియాలో పర్యటనకు వచ్చిన సోవియెట్ యూనియన్ సైన్యపు సిబ్బంది ప్రధానాధికారి, రక్షణశాఖ ప్రథమ ఉపమంత్రి మార్షల్ జఖరోవ్

బర్మాకు హానోయ్ ప్రతినిధివర్గం: రంగూన్‌లోని ఉత్తర వియత్నాం కాన్సల్ జనరల్ ఖండన

రంగూన్, మార్చి 1— బర్మా రాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ శాంతికోసం ఇక్కడకు వచ్చిన సందర్భంలో ఆయనకో వర్గులకు ఉత్తర వియత్నాంనుంచి ఒక ప్రతినిధివర్గం వస్తున్నదన్న వార్తలను ఉత్తర వియత్నాం కాన్సల్-జనరల్ లామ్‌దాహో నిన్న ఖండించారు.

ఆ విషయాన్ని గురించి తనకేమీ తెలియదని లామ్‌దాహో అన్నాడు.

సమితిలో అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ రంగూన్ సందర్శించగలరని వచ్చిన వార్తలనుకూడా ఎవరూ ధ్రువీకరించలేదు.

సియోల్‌లో ఆర్థర్ గోల్డుబర్గ్ పత్రికల వారితో మాట్లాడుతూ ప్రస్తుతం రంగూన్ సందర్శించే ఉద్దేశం తనకు లేదని అన్నారు.

మార్చి ఏడవ తేదీనాటికి తాను తిరిగి వాషింగ్టన్ చేరుకొనగలనని ఆయన అన్నాడు.

దానాంగ్ స్థావరంపై రాకెట్‌తో గెరిలాల దాడి

సైగాన్, మార్చి 1— దానాంగ్ సమీపం లోని అమెరికా వైమానిక స్థావరంపై వియత్నాంగ్ గెరిల్లాలు నిన్న అత్యంతశక్తిమంతమైన 140 మిలీమిటర్ల సోవియట్ రాకెట్ కొరడాడి చేశారు.

దక్షిణ వియత్నాంలో గెరిల్లాలు అట్టి రాకెట్లను వినియోగించడం ఇదే ప్రథమం.

ఖ్యాంగ్ గాయిలో అమెరికా మెరైన్స్ కొట్టివేత

ఖ్యాంగ్‌కాయి లోని ఉత్తర ప్రాంతంలో అమెరికా మెరైన్స్‌దళాలు నిన్న పెద్దపట్టున దాడులు జరిపినట్టు, గత 12 రోజులలో అమెరికా మెరైన్స్ ఈ ప్రాంతంపై దాడి చేయడం ఇది రెండవసారి.

అమెరికన్ హెలికాప్టర్ కూల్చివేత

అమెరికా మెరైన్ హెలికాప్టర్‌ను వియత్నాంగ్ గెరిల్లాలు తమ్మిన దశం కూల్చివేసినట్లు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు. ఒక పైలట్‌ను పరణించాడని ఇదరు గాయపడినారని కూడా ఆయన తెలియజేశారు.

కేంద్ర హిందీ ప్రచార సంఘ వైస్ ఛైర్మన్ శ్రీ ఎం. దాస్ ఫిబ్రవరి 27 వ తేదీన మాట్లాడుతూ, వచ్చే జూన్ నుంచి హిందీలో కరెస్పాండెన్స్ కోర్సును ప్రవేశపెట్టడానికి సిద్ధమయినట్టు ప్రకటించినట్టు బైపూరు వార్త.

ప్రధాని విల్సన్‌పై లేబర్ పార్టీలో తిరుగుబాటు

రక్షణబడ్జెట్టుపై ఓటింగ్‌లో 62 మంది గైర్‌హాజరు

లండన్, మార్చి 1— లేబర్ పార్టీలోని 62 మంది తిరుగుబాటు చేయడంలో ప్రభుత్వ రక్షణ విధానాన్ని కామన్సు సభ నిన్న రాత్రి కేవలం 39 ఓట్ల మెజారిటీ మాత్రమే లభించింది.

మామూలుగా కామన్సు సభలో ప్రభుత్వ పక్షానికి నూరు ఓట్ల మెజారిటీ ఉంటుంది. అయితే అధికార పక్షంలో దాదాపు అయిదవ వంతు మంది తిరుగుబాటు చేయడంతో ఆ మెజారిటీ 39 కి తగ్గింది. ప్రస్తుత పార్లమెంటులో ప్రభుత్వం ఇంత పెద్ద దెబ్బకు ఎన్నడూ గురికాలేదు.

లేబర్‌పార్టీపై 46 మంది తిరుగుబాటు చేసినట్టు ముందుగా అంచనా చేశారు. కాని, ఓటింగ్‌ను పరిశీలిస్తే అంతకంటె ఎక్కువ మందే ఓటింగ్‌లో పాల్గొనలేదని స్పష్టమైనది.

లేబర్‌పార్టీలోని ఈ 62 మంది సభ్యులు బ్రిటన్ సైనిక వ్యయాన్ని తగ్గించాలని కోరుతున్నారు. బ్రిటన్ రక్షణ బడ్జెట్టుకు వచ్చే ఏడాది 220.5 కోట్ల స్టెర్లింగ్‌లు ఖర్చు చేయాలని అధికార పక్షం నిర్ణయించింది. ఇందుకు లేబర్‌పార్టీలో కొంతమంది తమ ప్రాతికూల్యాన్ని వ్యక్తం చేశారు.

బ్రిటిష్ నౌకాదళం మాజీమంత్రి క్రిస్టఫర్ మేహూ మాట్లాడుతూ సింగపూర్‌లోని బ్రిటిష్ స్థావరంలో సగభాగాన్ని మూసివేయడమే సరిపోదని, అక్కడనుంచి బ్రిటన్ పూర్తిగా వైదొలగాలనికోరారు.

రక్షణ బడ్జెట్టును కామన్సు సభ 279-231 ఓట్ల తేడాతో ఆమోదించినప్పుడు, కన్సర్వేటివ్ పార్టీవారు లేబర్ మంత్రివర్గం రాజీనామా చేయాలని కేకలువేశారు.

లేబర్‌పార్టీలో తిరుగుబాటుదార్లు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

మద్రాసులో డి.ఎం.కె. లెజిస్లేచర్ పార్టి

నాయకుడుగా శ్రీ అన్నాదురై ఎన్నిక

మద్రాసు, మార్చి 1—శ్రీ సి. ఎన్. అన్నాదురై మద్రాసులో ద్రవిడ మున్నేట్ర కజగం లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఇక్కడ జరిగిన పార్టీ సభ్యుల సమావేశానికి పాత అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. ఆర్. నెడుంజెఝియన్ అధ్యక్షత వహించారు.

తన మంత్రివర్గం మార్చి ఆరవతేదీన ప్రమాణ స్వీకారం చేయగలదని శ్రీ అన్నాదురై విలేకరులకు చెప్పారు.

ఢిల్లీనుంచి గవర్నర్ నేటి సాయంత్రం తిరిగి రాగానే పార్టీ నాయకుడుగా తన ఎన్నికను గురించి తెలియజేసే లేఖ ఆయనకు చేరగలదని శ్రీ అన్నాదురై తెలిపారు.

ప్రభుత్వ నిర్మాణానికై గవర్నర్‌నుంచి తనకు పిలుపు వచ్చిన తర్వాత రెండు రోజులలోనే మంత్రుల తొలిజాబితాను సమర్పించగలనని ఆయన అన్నారు.

మంత్రివర్గంలోకి ముగ్గురు మరి కొందరిని చేర్చుకొనగలమని, మంత్రులుగా ఎవరెవరిని నియమించాలో, ఏ పోర్టుఫోలియోను ఎవరికి అప్పగించవలెనో తామింకా చర్చించుకుంటున్నామని శ్రీ అన్నాదురై తెలిపారు.

కొంతకాలంపాటు తాను డి. ఎం. కె. పార్టీ ప్రధాన కార్యదర్శి పదవినికూడా నిర్వహించగలనని ఆయన ప్రకటించారు.

యునైటెడ్ ఫ్రంట్‌లోని ఇతర పార్టీల సభ్యులు ఎవరినీ మంత్రివర్గంలో చేర్చుకొనబోమని ఆయన నిష్కర్షగా చెప్పారు.

అదనపు భూమిశిస్తు చట్టం విషయమై సుప్రీం కోర్టు తీర్పు

ప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావు హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1— అదనపు భూమి శిస్తు చట్టంలోని కొన్ని నిబంధనలు చెల్లనేరవన్న హైకోర్టు నిర్ణయాన్ని ధ్రువీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పు నిచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు హర్షాన్ని ప్రకటించారు.

రైతులకు ఘన విజయంగా ఆయన పేర్కొన్నారు.

ఈ చట్టం క్రింద వసూలుచేసిన అదనపు భూమిశిస్తును తిరిగి ఇచ్చివేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు.

భూమి శిస్తును రద్దుచేయాలని కూడా శ్రీ కృష్ణారావు సూచించారు.

హైదరాబాద్ సివిల్ ఇంజనీరింగ్ డైరెక్టర్‌గా వున్న శ్రీ టి. ఎస్. డి. బాలిగా ఫిబ్రవరి 28వ తేదీన సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ పదవిని స్వీకరించినట్టు తొంబాయి వార్త.

మామలకు తగిన అల్లుళ్లు

బెంగుళూరు, మార్చి 1— మైసూరు లోకసభ ఎన్నికలలో జరిగిన విచిత్రాలలో ఒకటి— మామ, అల్లుళ్ళు ఇద్దరూ ఎన్నిక కావడం.

మామ శ్రీ జె. మహమ్మద్ ఇమామ్ చిత్రదుర్గ నియోజకవర్గంనుంచి లోకసభకు స్వతంత్రపార్టీ టిక్కెట్‌పై ఎన్నికకాగా, అల్లుడు శ్రీ ఎమ్. ఎస్. నాగ్నూర్ బెల్గాం నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యాడు. వీరిరువురు తమతమ పార్టీలలో ప్రముఖ సభ్యులే.

ఇలాగే మైసూరు అసెంబ్లీకి ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప ఎన్నికకాగా, ఆయన అల్లుడు శ్రీ ఎం. వి. రాజశేఖరన్ కూడా కాంగ్రెసు టిక్కెట్‌పై కనకపుర నియోజకవర్గంనుంచి లోకసభకు ఎన్నిక అయ్యారు.

లియూ పశ్చాత్తాపానికై మావో సేటుంగ్ తహతహ

ఆయన తనతప్పులను గుర్తిస్తే సాంస్కృతిక విప్లవం ముగిసినట్టే భావించగలడట

టోక్యో, మార్చి 1—

చైనా ప్రెసిడెంట్ లియుషావ్ చీ, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పెంగ్ షియావో పెంగ్‌లు పశ్చాత్తాపాన్ని వెలిబుచ్చిన పక్షంలో మావో తన సాంస్కృతిక విప్లవం ఆశయం నెరవేరినట్టు భావించగలరని, అయితే అందుకు వారు సుముఖంగా లేరని పీకింగ్ నుంచి వార్తలు అందుతున్నవి

లియూ, పెంగ్‌షియావో పెంగ్‌లు పశ్చాత్తాపాన్ని వెలిబుచ్చగలరనే మావో అనుయాయులలో అగ్రగణ్యులు ఇప్పటికీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

చైనాలో తాజా పరిణామాలు లియూ, పెంగ్, టావోలకు అనుకూలంగా వున్నవని జాపనీస్ పత్రికలు తెలియచేస్తున్నవి. మావో ప్రతికూల వర్గంవారికి తాము తప్పులను చేసినట్టు అంగీకరించవలసిన హేతువేదీలేదని ఆ పత్రికలవారు పేర్కొన్నారు.

చౌ ఎన్-లై ఉత్తర్వులను ఖాతరుచేయని సైన్యం

హోనాన్ రాష్ట్రాన్ని స్వాధీనంచేసుకొనవలసిందిగా ప్రధాని చౌఎన్-లై ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను రెడ్ ఆర్మీ ఖాతరు చేయలేదు.

హోనాన్ రాష్ట్రంలో మావోకు తీవ్రప్రాతికూల్యం

హోనాన్ రాష్ట్రంలోని పన్నెండు నగరాలలో ముఖ్యంగా లోయాంగ్ వీధులలో తీవ్ర పోరాటం జరుగుతున్నదని, మావో అనుకూలవర్గానికి చెందిన నాయకులను ఉరితీస్తున్నారని పీకింగ్‌కు వార్తలు చేరాయి. హోనాన్ రాష్ట్రంలో పెక్కు నగరాలు మావో వ్యతిరేకుల ఆధీనంలో కలవనికూడా తెలుస్తున్నది.

షాంఘైలో కూడా మావో అనుకూల శక్తులు కొత్తగా ఎక్కులకు గురి అవుతున్నారని తాజా వార్తలు తెలియజేస్తున్నవి.

సాంస్కృతిక విప్లవానికి మార్చి, ఏప్రిల్ అత్యంత ప్రధానమైనపట

ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాలు సాంస్కృతిక విప్లవానికి అత్యంత ప్రధానమైనవని, సాంస్కృతిక విప్లవం కేంద్ర సంఘం అధ్యక్షుడు వాంగ్ లీ చెప్పారు.

పీకింగ్ యూనివర్శిటీలో 14 వ తేదీన రెడ్ గార్డులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అధికారాన్ని హస్తగతం చేసుకొనడంలో గతంలో పెక్కు తప్పులు చేయడం జరిగినదని, అధికారాన్ని యువతరానికి దళవారీగా అప్పజెప్పవలసి వున్నదని ఆయన చెప్పినట్టు పీకింగ్‌లోని పోస్టర్లు తెలియజేసినవి, అందువల్ల ఫిబ్రవరి, ఏప్రిల్ మధ్య కాలం సాంస్కృతిక విప్లవానికి అత్యంత ప్రధానమైనదని ఆయనచెప్పారు.

"పీకింగ్ మున్సిపల్ కమ్యూనిస్టు కార్యాలయంనుంచి వైదొలగండి"

సాంస్కృతిక విప్లవం సందర్భంలో ఆక్రమించుకొన్న పీకింగ్ మున్సిపల్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయం నుంచి వైదొలగ వలసిందిగా రెడ్‌గార్డులకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

కమ్యూనిస్టు చైనాపై దాడికి తైపే సన్నాహాలు

తైపే, మార్చి 1— చైనా కమ్యూనిస్టులతో పోరాటానికి, దాన్ని స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని ప్రధాని సి. కె. యెన్ నేడు శాసన సభకు హామీ నిచ్చారు.

ఉత్తర కొరియాపై చైనా ఆరోపణలు

న్యూఢిల్లీలోని పోయాంగ్‌యాంగ్ కాన్సల్ జనరల్ ఖండన

న్యూఢిల్లీ, మార్చి 1—కొరియా యుద్ధంలో కలసి మెలసి పోరాడిన ఉత్తర కొరియా చైనాలమధ్య ఇప్పుడు తీవ్రమైన విభేదాలు పొడసూపినవని, వీడు విడిపోయారని స్పష్టమైనది.

ఇండియాలోని ఉత్తర కొరియా కాన్సల్ జనరల్ లిజాంగ్‌హ్వా నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ తమ దేశంపైన నాయకత్వంపైన చైనాలో రెడ్ గార్డులు "అబద్ధపు" ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు.

ఉత్తర వియత్నాంపై వలంటీర్లను పంపకుండా ఉత్తర కొరియా నిరోధించినట్టు చైనాలో జరుగుతున్న ప్రచారం "నిండా పూరితమైనది అబద్ధాలపట్టి"అనిలిజాంగ్‌హ్వా చెప్పారు.

పోస్టర్లలో తమ పార్టీని, నాయకత్వాన్ని గురించి ఉపయోగించిన పదజాలం సహించరాదనికూడా ఆయన అన్నారు.

అంతర్జాతీయ రంగంలో తమను అప్రతిష్ఠపాలు చేయాలన్న దురుద్దేశంతో చైనావారు అట్టి "మోసపు" ప్రచారానికి పడిగట్టారని కూడా ఆయన విమర్శించారు.

కాశ్మీర్ అసెంబ్లీలో కాంగ్రెసుపార్టికి పూర్తి మెజారిటీ

శ్రీనగర్, మార్చి 1— మొత్తం 75 మంది సభ్యులుగల కాశ్మీర్ అసెంబ్లీలో కాంగ్రెసుపార్టి పూర్తి మెజారిటీ పొందింది.

ఇంతవరకు 45 ఫలితాలు వెలువడగా కాంగ్రెసుకు 33 స్థానాలు లభించాయి.

నేషనల్ కాన్ఫరెన్సుకు మూడు, జన సంఘానికి రెండు. ఇండిపెండెంట్లకు రెండు స్థానాలు దక్కాయి.

కొత్త లోకసభ నిర్వహణలో సాధక బాధకాలు

న్యూఢిల్లీ, మార్చి 1— స్వరూప స్వభావాలే మారిపోయిన కొత్తలోకసభ సభా నిర్వహణ విషయంలో అనేక సమస్యలను తెచ్చి పెడ్తేలా వుంది.

అధికార పక్షానికి పూర్వం వున్నంత మెజారిటీ ఇప్పుడు లేనందున, ప్రభుత్వం తాను ప్రతిపాదించే బిల్లులను ఇదివరకులా సులభంగా సభచేత ఆమోదింపచేయలేక పోవచ్చును.

స్వల్ప మెజారిటీ వలన రాజ్యాంగానికి సవరణలు చేసేశక్తిని ప్రభుత్వం కోల్పోయింది. ఇలా సవరణలను సభచేత ఆమోదింపచేయాలంటే మూడింట రెండువంతుల మెజారిటీ అవసరమవుతుంది.

ఈ సారి ప్రతిపక్షాలలో మంచి వక్తలు, అనుభవజ్ఞులైన పార్లమెంటేరియన్‌లు చాలా మంది వున్నారు, అందువల్ల సభను అదుపు చేసి నిర్వహించడం సభాపతికి దుస్తరం కావచ్చు.

అసెంబ్లీకి ఎన్నికైన తిరుగుబాటు కాంగ్రెసువాదులు

హైదరాబాద్, మార్చి 1— రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయిన 68 మంది ఇండిపెండెంటు అభ్యర్థులలో కనీసం 16 మంది తిరుగుబాటు కాంగ్రెసువాదులు.

ఈ 16 మందిలోకూడా ఇద్దరు స్వతంత్ర పార్టీ గుర్తుపై పోటీచేసి గెలిచారు. వీరంతా కాంగ్రెసు పార్టీనుంచి ఆరు సంవత్సరాల పాటు వెలివేయబడ్డారు.

తిరుగుబాటు కాంగ్రెసు వాది శ్రీ ఎం. నారాయణరెడ్డి ప్రస్తుత సభ్యుడు శ్రీ హెచ్. సి. హెదాను ఓడించి, నిజామాబాద్ నియోజకవర్గం నుంచి లోకసభకు ఎన్నికైనారు.

అసెంబ్లీకి ఎన్నికైన తిరుగుబాటు కాంగ్రెసు వాదుల వివరాలు:

పి. సాంబశివరాజు (గజపతినగరం) సి హెచ్. బుచ్చి కృష్ణంరాజు (పెద్దాపురం). బి. నిరంజనరావు (ఖమ్మం), కొణ రాజు నాథం (మధిరపల్లి), బి. రత్న సభాపతి (రాజంపేట). డి. పాండురంగారెడ్డి (గిద్దలూరు). వి. ఎస్ గౌడ్ (నాగర్ కర్నూలు). టి. లక్ష్మీనరసింహారెడ్డి (జడచెర్ల), బి. నరసింహారెడ్డి (కొల్లాపురం), ఛీమా రెడ్డి (దోమ్మాట్). కె వి. గంగాధర్ (నిజామాబాద్). జిన్నా దుల్లారెడ్డి (పెద్దపల్లి). బి. జి. సుబ్బరామిరెడ్డి (కాళహస్తి).

తడ్డే రామారావు (చీపురుపల్లి). రావిపాటి మహాసేంద (స్వతంత్ర-దర్శి) గొట్టిపాటి సుబ్బనాయుడు (స్వతంత్ర-కావలి)

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికైన మరి నలుగురు



శ్రీ రాజాసాగి సూర్యనారాయణ రాజు (నర్సీపట్నం.)



శ్రీ ఎ. ప్రభాకర వీరరాఘవరావు (ప్రత్తిపాడు, తూర్పుగోదావరి)



శ్రీ యడం చెన్నయ్య (రేపల్లె)

శ్రీ కొత్త వెంకటేశ్వర్లు (గురజాల)

హైదరాబాద్‌లో తూర్పుజర్మనీ వాణిజ్య కార్యాలయం

సంస్థాపన విషయమై చర్చలు

("ఆంధ్రజ్యోతి (ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 1—

తూర్పు జర్మనీకి చెందిన వాణిజ్య కార్యాలయం త్వరలో హైదరాబాద్‌లో నెలకొల్పబడగలదని తెలుస్తున్నది.

తూర్పు జర్మనీ వాణిజ్యశాఖ ఉపప్రధాని డాక్టర్ ఉల్బ్రిగాంగ్ స్ట్రోబే మొన్న హైదరాబాద్ రావడంలో హైదరాబాద్‌లో తూర్పు జర్మనీకి చెందిన వాణిజ్య కార్యాలయం నెలకొల్పబడగల అవకాశాలు ఇంకా మెరుగయ్యాయి.

డాక్టర్ స్ట్రోబే రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డితో మొన్న గంటసేపు సంభాషణలు జరిపినప్పుడు, డాక్టర్ చెన్నారెడ్డి ఈ విషయమై ఆయనతో చర్చించినట్టు తెలుస్తున్నది. హైదరాబాదులో తూర్పు జర్మనీకి చెందిన వాణిజ్య కార్యాలయాన్ని నెలకొల్పే విషయమై డాక్టర్ స్ట్రోబే అనుమతిని వ్యక్తం చేయనట్టు తెలుస్తున్నది.

డాక్టర్ స్ట్రోబే తరువాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఇండియాలో, తూర్పు జర్మనీ వాణిజ్య, కార్యాలయం స్థాపనపట్ల హర్షాన్ని ప్రకటించారు. ఇండియా, తూర్పు జర్మనీ దేశాల మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు మరింతగా అభివృద్ధి చెందగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇండియాకు ఎక్కువగా ఎరువులను ఎగుమతి చేయడం ద్వారా, ఇండియా ఆహార సమస్యా పరిష్కారానికి తూర్పు జర్మనీ తోడ్పడ గలదని ఆయన చెప్పారు.

ఇరుదేశాల మధ్య ఇటీవల కుదిరిన వాణిజ్య ఒప్పందాలను గురించి డాక్టర్ స్ట్రోబే వివరించారు.

సాంప్రదాయ సిద్ధమైన ముడి సామగ్రిలోబాటు, కొన్ని తయారైన వస్తువులు, మరికొన్ని నూతన వస్తువులను ఇండియా నుంచి తూర్పు జర్మనీ ఈ ఒప్పందంకింద దిగుమతి చేసుకొనగలదని ఆయన చెప్పారు.

తూర్పు జర్మనీ దిగుమతి చేసుకుంటున్న జౌళి ఉత్పత్తులలో 90 శాతం ఇండియాకు చెందినవేనని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాలు తమతమ అవసరాలను తీర్చుకొనడానికి వీలుగా సమన్వయ ప్రణాళికను అంతర్జాతీయ కార్మిక సమాఖ్య సమకూర్చినట్టు పేర్కొన్నాడు.

ఒరిస్సాలో జరగనున్న రెండు ముఖ్యమైన ఉప ఎన్నికలు

భువనేశ్వర్, మార్చి 1— ఒరిస్సా శాసన సభకు త్వరలో రెండు ప్రధానమైన ఉపఎన్నికలు జరగనున్నాయి.

జనకాంగ్రెసు నాయకులు డాక్టర్ హరేకృష్ణమెహతాజీ, శ్రీ పవిత్ర మోహన్ ప్రధాన్‌చెరి రెండు నియోజకవర్గాల నుంచి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు. వారు తాము గెల్చుపన్న రెండుస్థానాలలో ఏదో ఒకదానికి రాజీనామా చేయవలసివున్నది.

పర్లాకిమిడి అసెంబ్లీ నియోజకవర్గంలో అభ్యర్థి మృతికారణంగా వాయిదాపడ్డ ఎన్నిక హెచ్చు త్వరలోనే జరుగుతుంది.

ఆర్థిక, రాజకీయ సమస్యల పరిష్కారానికి సంఘటితకృషి

రాష్ట్రవాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య వార్షికోత్సవ సభలో ముఖ్యమంత్రి ఉద్బోధ

హైదరాబాద్, మార్చి 1—

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ సమస్యలను అన్ని వర్గాల ప్రజలు సానుభూతితో అర్థంచేసుకొని, వాటి పరిష్కారానికి సమైక్యంగా నిర్మాణాత్మకమైన కృషి చేయవలసిన ఆవశ్యకతను గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య 50 వ వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ సభ్యుల నుద్దేశించి శ్రీ బ్రహ్మానందరెడ్డి పై విధంగా అన్నారు.

ప్రజలందరు అత్యంత సహనంతో పరిస్థితులను అవగాహన చేసుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఉద్బోధించారు. ఒకరినొకరు పరస్పరం విమర్శించుకునే పద్ధతులను త్యజించి, మనదేశ పురోగతికి అందరు సమైక్యంగా కృషి చేయాలని అన్నారు.

వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షుడు చేసిన ఒక సూచనపట్ల సమాధానమిస్తూ, పరిశ్రమల వాణిజ్య రంగాలకు చెందిన వ్యక్తులనుంచి పెక్కు విషయాలపై ప్రభుత్వం సలహాలు గైకొనడం ఒక సంప్రదాయం అని అన్నారు. ఈ సంప్రదాయాన్ని భవిష్యత్తులో కూడా ప్రభుత్వం పాటించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు

కాంగ్రెసుపై ప్రజలకు విశ్వాసం సడలలేదని ప్రకటన

ఎన్నికలలో దేశంలోని కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు బలం తగ్గిన విషయమై ప్రస్తావించి, ఇది తాత్కాలికమైనదనని, కాంగ్రెసు తిరిగి బలాన్ని చేకూర్చుకొనగలదని అన్నారు.

కాంగ్రెసుపై ప్రజలకు ఇంకా పూర్తి నమ్మక వున్నదని చెబుతూ, కాంగ్రెసు తప్పక తిరిగి అధికారంలోకి రాగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

నేల్సటాక్స్ పద్ధతి అధ్యయనానికి కమిటీ నియమించాలని విజ్ఞప్తి

అమ్మకం పన్ను పద్ధతి ఏ విధంగా తీరుతెన్నుల గురించి పరిశీలించడానికి ప్రభుత్వాధికారులు, వాణిజ్య, పరిశ్రమలకు చెందిన ప్రతినిధులలో ఒక కమిటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ.ఎన్. రాజగోపాల్ విజ్ఞప్తి చేశారు.

పరిశ్రమల అభివృద్ధికి ఎక్కువగా ఋణ సౌకర్యాలను కలిగించాలని కూడా ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఋణసహాయానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంస్థలుఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు సహాయం చేయడానికి సుముఖంగా లేనట్టు ఆయన తెలిపారు. ఆయా సంస్థలలో ఆంధ్రప్రదేశ్ నుంచి తగిన ప్రాతినిధ్యం లేకపోవడమే ఇందుకు కారణమని అందువల్ల ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చించి తగిన చర్యలు గైకొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

కొత్తగా సమాఖ్య అధ్యక్షపదవికి ఎన్నికైన శ్రీ బంగారురాజు వందన సమర్పణ చేశారు.

బీహార్ గవర్నర్‌తో కాంగ్రెసేతర పక్షాల నాయకుల చర్చలు

కొత్త ప్రభుత్వం ఏర్పాటు విషయమై

పాట్నా, మార్చి 1— బీహార్ కొత్త అసెంబ్లీలో కాంగ్రెసేతర పక్షాల యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు డాక్టర్ మహామాయ ప్రసాద్ సిన్హా, (జనక్రాంతి దళ్ అధ్యక్షుడు) ఉపనాయకుడు శ్రీ కర్పూరీఠాకూర్ [ఎస్. ఎస్ పి నాయకుడు] నేటి ఉదయం రాష్ట్ర గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్‌ను కలుసుకొని కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన విషయాలను గురించి చర్చించారు.

వీరితోపాటు తక్కిన పక్షాల నాయకులు శ్రీయుతులు కామాఖ్య నారాయణ్ సింగ్ (రామ్‌ఘర్‌రాజా), ఠాకూర్ ప్రసాద్ (జనసంఘం), సూరజ్ నారాయణసింహ (పి. ఎస్. పి.), సునీల్ ముఖర్జీ (కమ్యూ) కూడా గవర్నర్‌ను కలుసుకొన్నారు.

గవర్నర్‌తో తమ సంభాషణలు "సుహృద్భావ వాతావరణంలో" జరిగినవని ప్రతి పక్షాల ప్రతినిధి ఒకరు చెప్పారు.

కాంగ్రెసేతర పార్టీల నాయకులు శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నాయకత్వాన ఏర్పడే ప్రభుత్వాన్ని బలపరచగలమని చెప్పినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసేతర పక్షాల యునైటెడ్ ఫ్రంట్‌లోని 172 మంది సభ్యులు తనను బలపరుస్తున్నారని పేర్కొంటూ ఒక లేఖను శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా రాష్ట్ర గవర్నర్‌కు అందజేసినట్టు రాజ్ భవన్ వర్గాలవారు తెలియచేశారు.

కొత్త ప్రభుత్వం రెండు మూడు రోజులలో బహుశా మార్చి మూడవ తేదీన ఏర్పడగలదని కూడా రాజ్‌భవన్ వర్గాలవారు చెప్పారు.

చతుర్థ ప్రణాళికలో నూనె గింజల ఉత్పత్తి లక్ష్యం

114 లక్షల టన్నులుగా కేంద్ర సంఘం నిర్ణయం

హైదరాబాద్, మార్చి 1— ఉత్తర ప్రణాళికా కాలంలో నూనె గింజల ఉత్పత్తి లక్ష్యం 114 లక్షల టన్నులుగా భారతీయ నూనె గింజల అభివృద్ధి మండలి నిర్ధయించింది.

నిన్న జరిగిన మండలి సమావేశానికి వ్యవసాయ శాఖ అడిషనల్ సెక్రటరీ శ్రీ ఎస్.జె. మజుందార్, వ్యవసాయోత్పత్తి కమిషనర్, వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖ డైరెక్టర్లు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఉత్పత్తిదారులు, వాణిజ్యవేత్తలు హాజరయ్యారు.

వంట నూనెలకు పనికిరాని విత్తనాలలోని పోషక పదార్థాలను సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించడానికి పరిశోధన సాగించాలని అన్నారు. ఆ విధంగా జరిగేపక్షంలో ప్రస్తుతం పరిశ్రమలకుకూడా వినియోగిస్తున్న శాకతైలాలను, ఎక్కువగా వంటల నిమిత్తం విడుదల చేయడానికి అవకాశం ఏర్పడగలదని ఆయన పేర్కొన్న

నిజామాబాద్ సంఘటనలపై పోలీసు విచారణకు ఉత్తర్వు

పట్టణంలో ప్రత్యటించివచ్చిన పిమ్మట ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 1—

నిజామాబాద్ పట్టణంలో గతవారంలో జరిగిన సంఘర్షణలు, లూటీలు, గృహదహనాల విషయమై పోలీసు విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది

నిజామాబాదు నుంచి నిన్న మధ్యాహ్నం తిరిగి వచ్చినపిమ్మట ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు

ప్రస్తుతం అల్లర్లు జరిగిన నిజామాబాద్‌కు కొత్త కలెక్టర్‌గా శ్రీ టి. ఎల్. శంకర్, పోలీసు సూపరింటెండెంటుగా శ్రీ ఏవి రమణను నియమించినట్టుకూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

కొత్తగా నియమించబడిన కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు లిద్దరు నిన్న సాయంత్రం పదవీ బాధ్యతలను స్వీకరించారు.

నిజామాబాద్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైన ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కె. వి. గంగాధర్‌ను బలపరుస్తూ గత బుధవారం నాడు పట్టణంలో ఊరేగింపు జరిగిన తరువాత జరిగిన సంఘర్షణలు, గృహదహనాలలో మొత్తం 11 మంది వ్యక్తులు మరణించారు.

నిజామాబాద్ పట్టణంలో 144 వ సెక్షన్ అమలులో వున్నది.

నిజామాబాద్ పట్టణాన్ని నిన్న సందర్శించిన పిమ్మట ముఖ్యమంత్రి సాయంత్రానికి హైదరాబాదు తిరిగివచ్చారు. సంఘర్షణలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని, పరామర్శించానని, సంఘర్షణలు జరిగిన ప్రాంతాలను పరిశీలించానని ముఖ్యమంత్రి ఎత్తికా విలేకరులకు తెలియజేశారు.

రెండు వర్గాల ప్రజలు అప్పుడు బాగా ఉద్రేకులుగా వున్నట్టు చెప్పారు. నిన్న సందర్శించిన ప్రజలు ముఖ్యమంత్రిని కలుసుకొని సంఘటన విషయమై అనేక విషయాలను తెలియజేశారు.

బుధవారం నాటి సంఘర్షణలో గుడిసెలు, ఇండ్లు కాలిపోయిన ప్రజలకు సహాయం చేకూర్చడానికి తగు చర్యలు గైకొనబడినాయని ముఖ్యమంత్రి పత్రికల వారికి తెలియజేశారు. ఇందు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి అయిదు వేల రూపాయలు పంపినట్టు కూడా ఆయన చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వం

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు శాసన సభ్యుల మద్దతు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, మార్చి 1 — పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు శాసనసభ్యులు నిన్న ఇక్కడి జిల్లా పరిషత్తు హాలులో సమావేశమై శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ సంయుక్త ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో శ్రీ బ్రహ్మానందరెడ్డి హయాంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు గణనీయమైన విజయం సాధించినదని, ఆయన మన్నిర ప్రభుత్వాన్ని స్థాపించగల శక్తి సామర్థ్యాలుగల వ్యక్తియని, ప్రజాభిప్రాయాన్ని మారిగొన్నవారని ప్రశంసించారు.

ప్రకటన చేసినవారిలో ఈ కిందివారు వున్నారు: శాసన సభ్యులు శ్రీ యు తులు అల్లూరి కృష్ణరావు, దాసరి వెంకటప్పయ్య, గద్దె పట్టమూర్తి, మాలే వెంకటనారాయణ, కానేటివీరరాఘవులు, కొండముది రామిరెడ్డి, మోటపర్తి రామమోహనరావు, కలిదిండి విజయనరసింహరాజు, జవ్వాది లక్ష్మయ్య వాద్యు, శాసనమండలి సభ్యులు శ్రీ వసల సూర్యచంద్రరావు.

అనంతపురం జిల్లాలో రాజకీయ పరిస్థితి

ఎన్నికలలో పొందిన పరిణామాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

అనంతపురం, మార్చి 1— అనంతపురం జిల్లాలో లోగడ వున్నట్టుగానే 14 స్థానాలలోను కాంగ్రెసుపార్టీ ఏడు సీట్లను గెలుచుకున్నది. ఇదివరకు కమ్యూనిస్టు పార్టీకి మూడు స్థానాలు వుండగా ఈసారి ఒకే స్థానం లభించినది. అతివాద నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి మాత్రం అనంతపురం సీటు గెలుచుకున్నారు. మితవాద కమ్యూనిస్టులు కదిరి, అనంతపురం, గుత్తి నియోజకవర్గాలలో డిపాజిట్లు పోగొట్టుకున్నారు.

స్వతంత్ర పార్టీవారు మూడు స్థానాలు, ఇండిపెండెంటు మూడుస్థానాలు గెలుచుకున్నారు.

పార్లమెంటు రెండు స్థానాలు. కాంగ్రెసు పార్టీకే దక్కాయి. ముఖ్యంగా హిందూపురం సీటులో కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గెలిచారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి సింగనమల నియోజకవర్గంలో ఒక యువకుడైన అతివాద కమ్యూనిస్టుతో పోటీ చేయడంతో దానిని ప్రతిష్ఠకు సంబంధించిన సీటుగా పరిగణించారు, కాని, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రంగయ్యశెట్టి 1,800 ఓట్ల తేడాతో అతివాదిపైన, అయిదు వేల ఓట్ల తేడాతో శ్రీరాజశేఖరరెడ్డిపైన గెలిచారు.

మడకసిర రిజర్వ్డు నియోజకవర్గంలో అనేక సంవత్సరాలు శాసనసభ్యురాలుగా వున్న శ్రీమతి బి, దుక్కిణీదేవి ఓడిపోయారు. రిపైర్డు ఐ. ఎ. ఎస్. ఆఫీసరు శ్రీ భూత రాజారావు స్వతంత్ర పార్టీ సభ్యునిగా కాక టిక్కెట్టు మాత్రం పొంది గెలిచారు.

ఇదివరకు శాసనసభ్యులుగా వున్న కాంగ్రెసు సభ్యులు శ్రీ పి. వి. చౌదరి, శ్రీ హిందీ నరసప్ప, శ్రీ ఎల్. చిన్నపరెడ్డి ఓటమి పొందారు. అలాగేమితవాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎ. కె. ఆదినారాయణ రెడ్డి డిపాజిట్టును పోగొట్టుకున్నారు.

అదనపు భూమిశిస్తు చట్టంపై ప్రభుత్వం అప్పీలు తోసివేత

కొన్ని నిబంధనలు చెల్లనేరవన్న హైకోర్టు నిర్ణయాన్ని ధ్రువపరుస్తు సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మార్చి 1—

1962 ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు (అదనపు పన్ను) సెస్సు సవరణ చటంలోని కొన్ని నిబంధనలు చెల్లనేరవని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.

అదనపు భూమి శిస్తు చట్టం చెల్లనేరదని హైకోర్టు ఇచ్చిన తీర్పును బలపరుస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది

హైకోర్టు తీర్పు చెలనేరదని రాష్ట్ర ప్రభుత్వం చేసుకొన్న అప్పీలు సుప్రీంకోర్టు తోసివుచ్చింది.

తెలంగాణా ఆంధ్ర ప్రాంతాల మధ్య నూటికి నూరు శాతం సమానత్వాన్ని ప్రభుత్వం నెలకొల్పి, ధరల పెరుగుదల దృష్ట్యా భూమి శిస్తును కూడా ఈ చట్టం నిబంధనల నాయంలో ప్రభుత్వం హెచ్చించింది.

అదనపు భూమిశిస్తు చట్టం చెల్లనేరదని సవాలు చేస్తూ శ్రీ నల్ల రాజారెడ్డి, మరి 43 మంది భూస్వాములు హైకోర్టులో రిట్ పిటిషన్లను దాఖలుచేసిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ గొతు లచ్చన్న హర్షప్రకటన

ఆంధ్రప్రదేశ్ అదనపు భూమి శిస్తు చట్టం చెల్లనేరదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన ఫలితంగా రాష్ట్రంలోని లక్షలాది రైతులకు పన్నుల భారం కొంత తొలగిపోగలదని రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గొతు లచ్చన్న నేడు ప్రకటించారు.

సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిన దృష్టాంతాలలో అదనపు భూమిశిస్తు మాత్రమే కాకుండా మొత్తం భూమి శిస్తు వసూలు చేయడాన్ని వెంటనే ఆపివేయవలసిందిగా అధికారులను ఆదేశించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తిచేశారు.

విపణి వీధి

విజయవాడ మార్చి 1

బులియన్ మార్కెట్

పైండి 1 కిలోగ్రామ్	362.00
.. 10 గ్రాములు	3.70

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్త	410.00
పాతవి	380.00
పాలకొల్లులో కొత్తవి	370.00
పాతవి	390.0
అమలాపురంలో కొత్తవి	350.00
పాతవి	390.00

ధాన్యం

అక్కుబళ్ళు	31.1.
నెంబర్లు	37.12

బియ్యం

అక్కుబళ్ళు	65.62
నెంబర్లు	78.0.

అపరాలు

కందులు	95.00
మినుములు	140.00
పెసలు	115.00
శనగలు	148.00
వేరుశనకాయ	152.17
వేరుశనగపప్పు	218.75
వేరుశనగనూనె	459.40

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, మార్చి 1—

శ్రీ కె. జయప్రకాష్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. (ఫోన్ నెం. 43939).

[ధరలు 100 కె జి. లకు]		
పసుపు	120.00	140.00
కందులు	107.00	110.00
ఎర్ర కందులు	92.00	96.00
పెసలు	20.00	125.00
మినుములు	145.00	150.00
శనగలు	140.00	145.00
నల్ల ఉలవలు	60.00	62.00
బెల్లం	90.00	110.00
తైదులు	62.00	64.00
మిర్చి	240.00	270.00
చింతపండు	180.00	200.00
చింతపండు కొత్త	140.00	260.0
ఉల్లిగడ్డలు	38.00	43.00
కుసుమలు	14.00	118.00
నువ్వులు [తెల్లవి]	200.00	240.00
ప్రత్తిగింజలు	9.00	9.00
పెద్ద కందిపప్పు	34.00	135.00
చిన్న కందిపప్పు	118.00	20.00
సిరిశనగపప్పు	114.00	145.00
ధనియాలు	190.00	210.00
ఇలాతికాయ	90.00	140.00
ఇలాతి పలుకులు	90.00	253.0
ఇలాతి పలుకులు	75.00	182.0
అముదాలు	45.00	60.00
మినపపప్పు	150.00	—
పెసరపప్పు	163.00	165.00
నువ్వునూనె	46.75	—

తిరువేంగళం సంస్కృత కళాశాల అధ్యాపకులు శ్రీ ఎస్. పరమేశ్వరన్ కేరళ యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీని అందుకోవలసి వుంది.

వర్గీకృత ప్రకటన

ప్రకటన

గుంటూరు జిల్లా గుంటూరు తాలూకా అసందా తీర్థ అగ్రహారం గ్రామ కరణాలు లేటు శ్రీ ఏలూరి శివరామయ్యగారి తృతీయ కుమారుడు చి॥ వెంకటసుబ్బారావు బి.ఎ.బి.ఎల్. గుంటూరు జిల్లా పెదపాడు గ్రామ కరణాలు లేటు శ్రీ ఏలూరి శంకరదాసుగారి కుమార్తె చి॥ రామచంద్రరావుగారు వి. 19-3-1965 న తిరుమల తిరుపతి దేవస్థానముల పురోహిత సంఘం, తిరుమలవారి అధ్వర్యములో సన్నిధి చిత్తస్వీకారము చేసి కొనియున్నారని యిందుమూలముగా ఎల్లరకు తెలియచేయుచున్నాను.

ఏలూరి వెంకట సుబ్బారావు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వం

పశ్చిమ గోదావరిలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, మార్చి 1— గవర్నరు వరం, భీమడోలు పంచాయతీ సమితులకు చెందిన గామాలలో దాళ్వా పరిపాలకు క్రిమికీటక నివారణ పథకంగా సాంద్ర వ్యవసాయ పథకంకింద డకోటా విమానంచే మందువల్లించే ఏర్పాటుకు ఇక్కడ హెడ్ క్వార్టర్స్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ మీర్జా అన్వారీ బైగ్ ప్రారంభోత్సవంచేశారు. వైమానికులు జెకోస్లావాకియావారు. స్థానిక విమానాశ్రయంలోజరిగిన ఈ సభలో గణపవరం సమితి అధ్యక్షులు శ్రీ జూపల్లి వేంకటరామయ్య, సాంద్రవ్యవసాయపథకం ప్రాజెక్టు అధికారి శ్రీ జి. రత్నం ప్రభృతులు ఉపన్యసించారు.

రోజుకు 1,200 ఎకరాలు చొప్పున వారం రోజులలో తొమ్మిదివేల ఎకరాలకు విమానం నుంచి మందు చల్లుతారు. ఇందుకు రోజుకు ఏడు వేల రూపాయల ఖర్చుఅవుతుంది. రైతులు ఎకరాకి రూపాయి ఇస్తారు. మిగిలిన వ్యయం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.

విజయవాడలో వివిధ నేరస్తులకు శిక్షలు

విజయవాడ, మార్చి 1 — విజయవాడ సెకండు క్లాసు మెజిస్ట్రేటు గౌరవ ఉపాధ్యాయులు శ్రీ పి. కనకయ్య 13 మంది స్త్రీలను, 3 మంది పురుషులను నిన్న విచారించి నాలు నుంచి 12 వారాల వరకు శిక్షను, మరి అరుగురి స్త్రీల (బహిరంగ స్థలాలలో అసభ్యంగా ప్రవర్తించినందుకు ఐ. పి. సి. 294 సెక్షన్ ప్రకారం ప్రతి ఒక్కరికి రు. 50 ల జరిమానాను విధించారు. 34 మంది రౌడీలలో 11 మందికి 15 రోజుల శిక్షను, మిగిలినవారికి ఎం. సి. పి. చట్టం సెక్షన్ కింద జరిమానాలను విధించారు. ట్రాఫిక్ రూల్స్‌కు భిన్నంగా ప్రవర్తించి

(మిగతా 8 వ కాలంలో)



ఢిల్లీలో జరిగిన సైనికాశ్వ ప్రదర్శనంలో ఒక దృశ్యం

పల్లెలు:పట్టణాలు

కాకినాడ : నరసన్నపేటనగరంలో అవతార్ గుడివాడ : మొన్న ఇక్కడి శ్రీ ఓరుమెహెర్ బాబా భజనమందిరం వద్ద శ్రీ బాబా గంటి సుబ్బారావు భవనంలో శ్రీ కోగంటి 73 వ జన్మదినోత్సవం సంతర్పణంగా రామ దుర్గా మల్లికార్జునరావు ప్రచురించిన "పరమచంద్రపురం వాస్తవ్యులు శ్రీ బి. ఎ. దాస్ భవ" ప్రథమభాగం గ్రంథం ఆవిష్కరించారు. బాబా జీవిత చరిత్ర బుర్రకథా ఉత్సవం జరిగినది. సభకు శ్రీ కరెడ్ల నరసింహం అధ్యక్షత వహించారు. శ్రీ కోదూరి శ్రీరాములు పద్యాలను చదివారు. శ్రీయుతులు మల్లంపల్లి రామలింగశాస్త్రి, యల్లంరాజు విజయరామయ్య, గుళ్ళపల్లి రామబ్రహ్మం ప్రభృతులు మాట్లాడారు.

ఆకివీడులో ఇండిపెండెంటు అభ్యర్థి ఊరేగింపు

ఆకివీడు, మార్చి 1—ఉండి నియోజకవర్గం నుంచి ఇండిపెండెంటు అభ్యర్థిగా శ్రీ కర్రెడ్డి కుసుమేశ్వరరావు ఎన్నికైన సందర్భంగా మొన్న ఆకివీడు పట్టణంలో పెద్దయెత్తున ఊరేగింపు జరిపారు. శ్రీయుతులు కుసుమేశ్వరరావు, గొట్టుముక్కల రామచంద్రరాజు, మోటపల్లి నారాయణమూర్తిగార్లనుపుష్పమాలాలంకృతులనుచేసి అలంకరించిన కారుపై ఊరేగించారు. ఇందుకు ప్రముఖ పాత్ర శ్రీ పర్లి శ్రీలక్ష్మీ నరసింహారెడ్డి, శ్రీ జూపూడి కృష్ణా జమిందారు వహించారు. వేలాది జనసమూహం పాల్గొని మందు గుండు కాల్పులతో, జయజయ ధ్వానాలతో పట్టణం అంతటా ఊరేగారు.

కర్నూలుజిల్లా రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘం కార్యవర్గం

కర్నూలు, మార్చి 1— ఇటీవల ఇక్కడ కర్నూలుజిల్లా రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘం సర్వసభ్య సమావేశం ప్రెసిడెంటు శ్రీఆర్. నాగేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగినది. నూతన పాలకవర్గానికి ఈ కిందివారిని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ ఎస్. సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ వి. వి. నరసింహాచార్యులు, కార్యదర్శి, కోశాధికారి: శ్రీ ఎం. సుబ్రహ్మణ్యంశ్రేష్ఠి, సహాయ కార్యదర్శి: శ్రీ ఎం. శేషాచార్లు, సభ్యులు: శ్రీయుతులు ఎస్.మహమ్మద్‌సాహెబ్, ఎస్. అబ్దుల్‌గని, హిరణ్యప్ప, ఎం.నారాయణరెడ్డి, ఎ.బాలప్ప, కె. సదాశివయ్య, బి. జి. నరసింహమూర్తి.

లక్ష్మీపోలవరంలో గ్రామ సహాయక శిక్షణశిబిరాలు

లక్ష్మీపోలవరం, మార్చి 1— తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట పంచాయతీ సమితి ఆధ్వర్యానలక్ష్మీపోలవరంలోగ్రామసహాయక శిక్షణశిబిరాలను ఏర్పాటుచేశారు. తొలుత అందరు శ్రమదానం చేశారు. శ్రీ హనుమంతవర్మల చిట్టిరాజుశర్మ అధ్యక్షతన జరిగిన సభలో కొత్తపేట బి.డి.ఒ. శ్రీఎస్. శ్రీనివాసరావు శిక్షణ శిబిరాల అవశ్యకతను వివరించారు.

లక్ష్మీపోలవరం సర్పంచ్ శ్రీ మద్దుల సత్యనారాయణ, ఉపసర్పంచ్ శ్రీ హనుమంతవర్మల రామకృష్ణ, రాపులపాడు సర్పంచ్ శ్రీ ఎస్. పుండరీకాక్షుడు, పొడగట్లపల్లి సర్పంచ్ శ్రీ కలిదిండి రంగరాజు, శ్రీయుతులు టి. పాపారావు, హెచ్. బి. రామశర్మ, హెచ్. ఎస్. భాస్కరశర్మ, కె. సత్యనారాయణ, ఎస్. రామారావు, కొరిపిల్లి సత్యనారాయణ, హెచ్. సంగమేశ్వరశర్మ, జి. రామారావు మొదలైన పెద్దలు వ్యవసాయం, రైతుల సాధకబాధకాలు సమితి అధికారులకు ఉపన్యాసపూర్వకంగా తెలియచేశారు.

వివాహమహోత్సవాలు

పెద్దాపురం, మార్చి 1— ఏలూరుకు చెందిన శ్రీ మలకల మృత్యుంజయ కుమార్తె సౌభాగ్యవతి పలావతీదేవికి, స్థానిక సిల్క్ వ్యాపారి శ్రీ బచ్చు గురుమూర్తి కుమారుడు చిరంజీవి వెంకటేశ్వరరావుకు ఫిబ్రవరి 26 వ తేదీన ఏలూరులో వైభవోపేతంగా వివాహమహోత్సవం జరిగినది. పలువురు ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.

* * *

గుడివాడ, మార్చి 1— శ్రీ పి. భాస్కరరావు కుమార్తె సౌభాగ్యవతి సుబ్బలక్ష్మిని చిరంజీవి ఎ. కృష్ణమూర్తికి ఇచ్చి పద్మశ్రీ భవనంలో శ్రీ గోపరాజు సాంబశివరావు ఆచార్యత్వంలో వివాహం జరిపారు. పలువురు పెద్దలు వధూవరులను ఆశీర్వదించారు.

బస్సుకిందపడి బాలుని మృతి

మార్కాపురంవద్ద దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, మార్చి 1— గత నెల 27 వ తేదీ సాయంత్రం పట్టణ పొలిమేరలో ఏనుకొండ నుంచి బే స్తవారపుపేట వెళ్ళే దుస్సుకింద హఠాత్తుగా పడి సంవత్సరాల బాలుడుపడి వెంటనే మరణించాడు. డ్రయివరు వెంటనే పోలీసుస్టేషన్‌కు వెళ్ళాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రిక్షాతో లారీ డీ: కాళహస్తి వద్ద సంఘటన

కాళహస్తి, మార్చి 1— నిన్న రాత్రి సినిమా చూసి రిక్షాలో పానగల్లుకు వెడుతున్న వారికి ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో రిక్షా ముక్కలుముక్కలైనది. రిక్షా డ్రయివరుకు, ఒక పిల్లవానికి తీవ్ర గాయాలు తగిలాయి. ఒక స్త్రీకి స్వల్ప గాయాలు తగిలాయి. వీరి ముగ్గురిని తిరుపతి రూయా ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. లారీతో సహా డ్రయివరు పరారీ అయాడు. టవున్ పోలీసు అధికారులు కేసు నమోదు చేసికొని దర్యాప్తు జరుపుతున్నారు.

పామర్రులో శ్రీమతి కోగంటి అన్నపూర్ణమ్మ మృతి

బందరు, మార్చి 1—సుప్రసిద్ధ కవి శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు సతీమణి శ్రీమతి అన్నపూర్ణమ్మ గత నెల 23వ తేదీన మృతి చెందారు.

క్రీడాకారుని మృతి

బందరు, మార్చి 1—స్థానిక థర్డ్లైనుకు చెంచి ప్రెసిడెంటు, ప్రముఖ క్రీడాకారులు శ్రీ యర్రంశెట్టి సీతారామస్వామినాయుడు మొన్న హృద్రోగంతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు వున్నారు.

ఉరుదు రచయిత మృతి

బందరు, మార్చి 1— రిటైర్డు డిప్యూటి కలెక్టరు, ఇస్లామిక ప్రచారకులు, సుప్రసిద్ధ ఉరుదు రచయిత, కవి హాజీ మహమ్మద్ అమానుద్దీన్ (62) హృద్రోగంతో మొన్న మృతి చెందారు. ఆయనకు కుమార్తె వున్నారు.

అకివీడులో ఆకస్మిక మరణం

అకివీడు, మార్చి 1— ఇక్కడి పోస్టుమాస్టరు శ్రీ కె. సుబ్బారావు ఆకస్మికంగా మరణించారు. ఆయన ఆరోగ్యవంతుడు. ఆయన మరణానికి స్థానిక రాష్ట్రీయ టోరియల్ కాలేజీలో ప్రిన్సిపాల్ శ్రీ శ్రీరంగం నారాయణరావు అధ్యక్షతన సంతాపసభ జరిగినది. శ్రీ మస్తాన్ అనేక సంస్థలకు చేసిన సేవా సహకారాలను గురించి శ్రీయుతులు వంకాయల నరసింహమూర్తి, కన్నస్వామి, జి.సి. దాస్ ప్రభృతులు ప్రసంగించారు. సభకు పలువురు కళాకారులు, పెద్దలు వచ్చి తమ సానుభూతిని తెలియచేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన రచయిత శ్రీ తోలేటి వందన సమర్పణంతో సభ ముగిసినది.

సంద్యాల: స్థానిక కోడ ఏరియాలో రెండవబజారు పోస్టాఫీసునుప్రారంభించారు. హెడ్ పోస్టాఫీసులో కలుగుతున్న రద్దీని తగ్గించడానికి ఇది సహకరిస్తుంది. పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. వి. ఎల్. కాంతారావు కృషిని ప్రజలు శ్లాఘించారు.

జగ్గయ్యపేట: నైఋతినవాబు కాలధర్మం చెందినవార్తను వినిన వెంటనే సంతాపసూచకంగా ఇక్కడి పలు వాణిజ్య సంస్థలవారు తమ దుకాణాలను మూసివేశారు.

విజయవాడలో స్టేట్ బ్యాంకి సిబ్బందికి గృహాలు

శ్రీ ముఖర్జీచే శంకుస్థాపన

విజయవాడ, మార్చి 1 — పటమటవద్ద స్టేట్‌బ్యాంకి అఫ్ ఇండియా స్టాఫ్ కోఆపరేటివ్ సొసైటీచే నిర్మించ బడనున్న గృహాలకు స్టేట్ బ్యాంకి అఫ్ ఇండియా డిప్యూటీ సెక్రటరీ, కోశాధికారి శ్రీ బి. కె. ముఖర్జీ గత నెల 26వ తేదీన శంకుస్థాపన చేశారు.

బ్యాంకి చే దాని ఉద్యోగులకు తేలిక వడ్డీరేటుపై రు 15,000 ల వరకు పెంచబడిన సహాయాన్ని గురించి శ్రీ ముఖర్జీ వివరించారు. పట్టణ ప్రాంతాలలో విపరీత అద్దెలు, గృహాల కొరత మూలంగా ప్రస్తుత రోజుల్లో స్వంత గృహాలు కావలసిన అవసరం కలదని ఆయన పేర్కొన్నారు.

స్టేట్ బ్యాంకి అఫ్ ఇండియా విజయవాడ ఏజంటు శ్రీ ఎ. బి. మోహనరావు ముఖ్య అతిథికి, ఇతర అహ్వానితులకు స్వాగతం చెప్పారు. సొసైటీఏర్పడినప్పటి నుంచి మూడు సంవత్సరాల కాలంలో గృహ నిర్మాణాలకై జరిగిన తీవ్ర కృషిని గురించి కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రరావు తమ నివేదికలో పేర్కొన్నారు ఇక్కడ నిర్మించే 51 గృహాలకుగాను ఏడు లక్షల రూపాయలు వ్యయమవుతాయని అంచనా వేయబడింది.

శ్రీ కాట్రగడ్డ రఘురామయ్య సభ్యులందరి సౌకర్యార్థం గ్రంథాలయ విరాణానికై మూడు పందల చదరపు గజాల స్థలాన్ని ఇవ్వడానికి మాట ఇచ్చారు.

శ్రీ బి. శేషగిరిరావు వందన సమర్పణ చేశారు.

ఆకాశవాణి

శుక్రవారం, మార్చి 3

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం. 6-20 భక్తిరంజని. 6-45 సూక్తిముక్తావళి. 6-50 బజారుధరలు. 6-55 విరామసంగీతం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గాంధీ మార్గం. 7-40 పుదుకోట్టై అర్. కృష్ణమూర్తి: వీణ. 8-30 హైదరాబాద్ ఎ పలె. మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 వనితావాణి. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 లలిత సంగీతం. 6-0 ప్రాంతీయవార్తలు. 6-30 పంటసీమలు. 7-00 తెలుగులో వార్తలు. 7-15 జయభేరి. 7-30 నేదునూరి కృష్ణమూర్తి. 9-20 విరామ సంగీతం. 9-30 సాహిత్య నందిని. 10-00 పుదుకోట్టై అర్. కృష్ణమూర్తి: వీణ. 0-35 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

440.5 మీ (740 కిలోసై)

6-00 వందేమాతరం. మంగళధ్వని. 6-25 భక్తిరంజని. 6-45 సూక్తిముక్తావళి. 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు. 7-15 గాంధీమార్గం. 7-40 విరామసంగీతం. 7-45 సంగీత శిక్షణ. మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలకు. 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 వనితావాణి 1-40 చిత్రపథనే. 1-50 తెలుగులో వార్తలు. 2-00 లలిత సంగీతం. సా॥ 5-30 స్థానిక ప్రకటనలు. 5-35 లలిత సంగీతం. 5-50 పద్యపఠనం. 6-05 ప్రాంతీయ వార్తలు. 7-00 తెలుగులో వార్తలు. 7-15 జయభేరి. 9-30 సాహిత్య నందిని. 10-00 శ్యామలాదేవి. 10-30 వాతావరణ సూచన, జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

39.42 మీ (3355 కిలోసై)

6-00 హైదరాబాద్ ఎ పలె. 8-00 హైదరాబాద్ ఎ పలె. 8-30 మీనాక్షి రామనాథన్. మ॥ 11-45 హైదరాబాద్ ఎ పలె. 12-30 హైదరాబాద్ ఎ పలె. 2-10 వాద్య సంగీతం. 2-30 హైదరాబాద్ ఎ పలె సా॥ 5-30 హైదరాబాద్ ఎ పలె. 7-00 తెలుగులో వార్తలు. 7-5 హైదరాబాద్ ఎ పలె. 9-20 విరామ సంగీతం. 9-30 హైదరాబాద్ ఎ పలె. 10-00 మీనాక్షి రామనాథన్. 10-30 హైదరాబాద్ ఎ పలె. 10-40 వాతావరణ సూచన, జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలోసై)

6-00 వందేమాతరం. మంగళగానం. 6-40 బజారుధరలు. 6-50 సంగీతామృతం 7-30 గాంధీ అంజలి. 8-4 చిత్రగానం. 10-30 మధురగీతం. మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం. 1-30 వాద్యగోష్ఠి. 1-45 చిత్రగానం. సా॥ 5-45 వాద్య సంగీతం. 6-00 విరామసంగీతం. 6-20 ప్రోగ్రాములు కోరిన పాటలు. 7-30 వ్యవసాయదారులకు. 8-30 వాద్య సంగీతం. 8-45 సంస్కృత పాఠము. 9-15 మారెళ్ళ కేశవరావు: వయోలిన్. 10-30 చిత్రగానం. 12-00 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

6-00 మద్రాస్ ఎ పలె. 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీత మంజరి. 7-40 మద్రాస్ ఎ పలె. మ॥ 11-45 మద్రాస్ ఎ పలె. 1-50 తెలుగులో వార్తలు. 2-30 విరామ సంగీతం. సా॥ 6-05 మద్రాస్ ఎ పలె. 6-20 స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు. 6-50 సంగీత మంజరి. 7-00 తెలుగులో వార్తలు. 7-15 జయభేరి. 8-10 విరామ సంగీతం. 8-15 మధుర సంగీతం. 8-45 వాద్య సంగీతం. 9-20 విరామ సంగీతం. 10-35 వాతావరణ సూచన జన గణ మన. ప్రసార సమాప్తి.

క్రీడాభిరామం

సింహళంలో ఎథిలెటిక్ పోటీలకు ఇండియా జట్టు

-కెప్టెన్‌గా ప్రవీణ్‌కుమార్ ఎన్నిక

సంగ్రూరు, మార్చి 1—

ఏప్రిల్ 1, 2 తేదీలలో సింహళంలో జరుగనున్న సిలోన్ అమెచ్యూర్ ఏథిలెటిక్ ఛాంపియన్‌షిప్స్‌లో పాల్గొనే ఇండియా ఎథిలెటిక్ జట్టుకు పంజాబ్ యూనివర్సిటీకి చెందిన ప్రవీణ్ కుమార్ నాయకత్వం వహిస్తారు.

ఇండియా జట్టులో మొత్తం 20 మంది క్రీడాకారులుంటారు.

ఇండియా జట్టుకు ఎన్నిక చేయబడిన క్రీడాకారుల వివరాలు :— ఆర్.బి. తవారి (బీహార్) 100 మీటర్లు, పృథిపాల్ సింగ్ (సర్వీసెస్), 110 మీటర్లు హర్డిల్స్, బి. ఎస్. బారువా (సర్వీసెస్) 400 మీటర్లు. హర్నామ్ సింగ్(యూనివర్సిటీస్)400 మీటర్ల, హర్దీప్ దయాళ్‌సింగ్ (సర్వీసెస్) 800 మీటర్లు, హజారీ రాం (సర్వీసెస్) 1500 మీటర్లు, కృపాల్ సింగ్ (సర్వీసెస్) 10000 మీటర్లు, జోగీందర్ సింగ్ (సర్వీసెస్) మారథ

లోకసభకు శ్రీ బక్షి ఎన్నిక

శ్రీనగర్ స్థానం నుంచి తొమ్మిదివేల ఓట్ల మెజారిటీతో

శ్రీనగర్, మార్చి 1 — శ్రీనగర్ లోక సభ నియోజక వర్గం నుంచి ప్రతిపక్షమైన జాతీయ మహాసభ నాయకుడు బక్షీ గులాం మొహమ్మద్ ముగ్గురు ప్రత్యర్థులను ఓడించి ఎన్నికైనారు.

శ్రీ బక్షీకి తొమ్మిదివేల మెజారిటి వచ్చింది. సుపాల్‌దల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి కూడా శ్రీ బక్షీ ఎన్నికై వున్నారు.

"నేను పెద్దవార్తను ఇస్తానని లేదు"

శ్రీ మురార్జీ ప్రకటన

అహమ్మదాబాద్ మార్చి 1— మార్చి 12వ తేదీన "పెద్ద వార్త" ఇవ్వగలనని విన్న ఫిల్లిలో తాను హామీ యివ్వలేదని శ్రీ మురార్జీదేశాయి నిన్న రాత్రి యిక్కడ చెప్పారు.

విలేకరుల ప్రశ్నకు అయన సమాధాన మిస్తూ, మార్చి 12వ తేదీన "పెద్ద వార్త" లభించగలదని తాను విలేకరులతో అన్నానని, అంతేగాని తాను ఇవ్వగలనని చెప్పలేదని అన్నారు.

ప్రధాని ఎన్నిక పెద్దవార్త కాదా అని అయన అడిగారు.

ఇండియాకు అదనంగా అమెరికా ఆహారధాన్యాలు

జులై తర్వాత 30లక్షల టన్నులకు మించిన సప్లయి అవసరమని శ్రీ ఫ్రీమన్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 1—

ఇండియాకు ఈ ఏడాది రెండవభాగంలో అమెరికా 30 లక్షల టన్నులకు మించి ఆహారధాన్యాలను సరఫరా చేయవలసి రావచ్చునని వ్యవసాయమంత్రి ఆర్విల్ ఫ్రీమన్ నిన్న అమెరికన్ కాంగ్రెసుకు తెలియజేశారు.

ప్రతినిధుల సభ వ్యవసాయ వ్యవహారాల కమిటీలో ఆర్విల్ ఫ్రీమన్, విదేశాంగ శాఖ ఉప మంత్రి రోస్టోవ్‌లు ప్రసంగిస్తూ, దుర్భిక్షానికి గురియైన ఇండియా సహాయానికి ఉద్దేశించిన జాన్సన్ పథకాన్ని అమోదింపవలసిందిగా కోరారు.

ప్రెసిడెంట్ జాన్సన్ పథకం క్రింద వచే జులై వరకు ఇండియాకు అమెరికా 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సరఫరా చేస్తుంది. ఆ తర్వాత ఇండియాకు విదేశాలు అందజేయగల ఆహారధాన్యాలతో సమానంగా తాను సహాయం చేయగలమని కూడా అమెరికా ప్రెసిడెంట్ వాగ్దానం చేశారు. ప్రస్తుత అంచనాల ప్రకారం అమెరికా సహాయం 30 లక్షల టన్నులకు మించగలదని అనుకొంటున్నారు.

వ్యవసాయ మంత్రి ఫ్రీమన్ ఆ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ ఏడాది మున్ముందు పెక్కు పరిణామాలు సంభవించవచ్చునని, దానివల్ల 30 లక్షల టన్నులకు పైగా ఆహారధాన్యాలు సరఫరా చేయవలసి రావచ్చునని అన్నారు.

పరిస్థితిని అమెరికా జాగరూకతతో గమనిస్తున్నదని రోస్టోవ్ చెప్పారు.

ఇండియాలో దుర్భిక్షానికి గురియైన ఉత్తరప్రదేశ్, బీహార్‌లకు సహాయాన్ని పెంచవలసిన అవసరం కలదని అమెరికా గుర్తించినదని కూడా అయన అన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్ సందేశంలో పేర్కొన్న 20 లక్షల డాలర్ల సహాయం సరిపోవచ్చునని కూడా రోస్టోవ్ అన్నారు.

ఆ రెండు రాష్ట్రాల విషయంలో వాటి పరిణామాన్ని గురించి వస్తున్న వార్తలు ప్రోత్సాహకరంగా లేవని కూడా రోస్టోవ్ అన్నారు.

"ఈ ఏడాది ప్రకృతి ఇండియాకు లోబడవచ్చు. దానితో ఇండియా తన విస్తృత వ్యవసాయ అభివృద్ధి పథకాలను అమలుజరపడానికి అవకాశం ఏర్పడుతుంది. దాని ఫలితంగా ఇండియాకు మూడవసారి పెద్ద ఎత్తున సహాయం చేయవలసిన అవసరం ఏర్పడకపోవచ్చు" అని అయన అన్నారు.

30 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సరఫరా చేయడానికి అమెరికా ఒక షరతు విధించినదని, ఇతర దేశాలుకూడా ఇదే స్థాయిలో సహాయం చేసినప్పుడు మాత్రమే ఈ సహాయం అందజేయగలమని ఇండియాకు స్పష్టంచేసినదని రోస్టోవ్, ఫ్రీమన్‌లు పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్ అభ్యర్థనపై ఇటీవల ఇండియా సహాయక సంస్థలోని ఏడు దేశాలనుసందర్శించిన రోస్టోవ్ మాట్లాడుతూ, ఇండియాకు మరింత సహాయం చేయవలసిన అవసరం కలదని ఆ దేశాలు అంగీకరించినట్టు తెలియజేశారు.

ఇండియాకు సహాయం చేయడంలో అభివృద్ధి చెందిన దేశాలు లోగడకంటె మరింత ఎక్కువ భాగాన్ని వహించాలని అమెరికా అభిప్రాయపడుతున్నట్టు రోస్టోవ్ చెప్పారు.

ఇండియా తన అహారోత్పత్తిని పెంచడానికి గట్టి కృషి చేస్తున్నదని ఇద్దరు మంత్రులు ఇచ్చిన హామీలపట్ల సభ్యులు హర్షం వెలిబుచ్చారు.

ఇండియా జనరల్ ఎన్నికలు : రోస్టోవ్ వ్యాఖ్య

ఇండియాలో ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో దానిగల విశ్వాసాన్ని రుజువు చేస్తున్నవని రోస్టోవ్ అన్నారు. ఆహారోత్పత్తికి, ఆర్థిక అభివృద్ధికి భారత ప్రభుత్వం ఇచ్చిన అధిక ప్రాధాన్యం ఇక ముందు కూడా కొనసాగగలదని ఆ ఎన్నికలు స్పష్టం చేస్తున్నవని కూడా అయన అన్నారు.

ఈ ఏడాది రెండవ భాగంలో ఇండియాకు అదనంగా 30లక్షల టన్నుల ఆహారధాన్యాలను సరఫరా చేసిన పక్షంలో వచ్చే ఏడాది ఇండియా ఇతర దేశాల సహాయంపై ఆధారపడవలసిన అవసరం వుండబోదని అంతకు ముందు ఫ్రీమన్ తెలియజేశారు.

Printed and published by K. L. N. Prasad at Andhra Printers Ltd Vijayawada - 2. Editor: Narla Venkateswara Rao